దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 138 | ది.4-8-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## అటు విన్నపాలు...ఇటు విరాళాలు....

### పార్టీ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు, కార్యకర్తలు

- గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి విముక్తి కల్పించండి
- వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములు తిరిగి ఇప్పించండి
- సీఎం చంద్రబాబుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అర్జీలు ఇచ్చిన బాధితులు
- రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందజేత
- అమరావతికి గాజులు విరాళంగా ఇచ్చిన విజయవాడకు చెందిన మాణిక్యమ్మ అనే వృద్ధురాలు
- టీడీపీ సెంట్రల్ ఆఫీసులో వేల మంది ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన సీఎం
- మూడు గంటలకు పైగా నిలబడి వేల మంది సాధకబాధకాలు విన్న ముఖ్యమంత్రి





**అమరావతి,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసుల నుండి విముక్తి కల్పించాలని, వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములను తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పలువురు బాధితులు కోరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజలు, కార్యకర్తల నుండి సీఎం చంద్రబాబు వినతులు స్వీకరించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి బాధితులు, ప్రజలు తరలివచ్చారు. పార్టీ కార్యాలయానికి సీఎం వస్తున్నారన్న సమాచారంతో సుమారు ఐదు వేల మందికిపైగా కార్యాలయానికి చేరుకున్నారు. మూడు గంటలకు పైగా ప్రజల్ని కలిసి సాధకబాధకాలు విన్న సీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, బొంతు, మహాసింగి గ్రామస్తులు...తమకు చెందిన 47 ఎకరాల వ్యవసాయ భూమిని బొంతు గ్రామ వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, తిరిగి ఆ భూములు తమకు అప్పగించాలని కోరారు. దౌర్జన్యంగా భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత కిరణ్ అడిగిన ధరకు తమ భూమి విక్రయించనందుకు అక్రమ కేసులు పెట్టి వేధించారని అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలం, నగిరిపాడుకు చెందిన మాచినేని మోహన్ రావు సీఎంకు మొరపెట్టుకున్నారు. చిన్నపాటి దుకాణం పెట్టుకుని బట్టల వ్యాపారం చేస్తున్న తన భార్యను కూడా గతంలో పోలీసుల అండతో భయపెట్టారని అన్నారు. అక్రమ కేసుల నుండి తనకు విముక్తి కలిగించాలని కోరారు.

**రాజధాని, అన్నా క్యాంటీన్లకు విరాళాలు ..** అమరావతి రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి దాతలు చెక్కులు అందించారు. కంకిపాడుకు చెందిన రైతు ఎన్.ప్రభాకర్ రావు రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన జి.వి.మాణిక్యమ్మ అనే వృద్ధురాలు తన చేతికున్న బంగారు గాజులను రాజధాని నిర్మాణం కోసం విరాళంగా అందించారు. భగవద్గీత గ్రూపు తరుపున నిర్మల అనే వృద్ధురాలు రూ.3.42 లక్షలను విరాళంగా అందించారు. చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్లపల్లికి చెందిన జీవన్ కుమార్ అనే దివ్యాంగుడు రూ.25 వేలు, చిత్తూరుకు చెందిన వల్లేరు వెంకటేశ్ నాయుడు లక్ష రూపాయలను రాజధానికి విరాళంగా అందించారు. విజయవాడ అయ్యప్పనగర్ కు చెందిన పర్చూరి రాజబాబయ్య, కమల కుమారి అనే వృద్ధులు అన్న క్యాంటీన్ కు రూ.2 లక్షలు విరాళంగా అందించారు. వీరందరికీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

## కేదార్ నాథ్ లో రెడ్ అలర్ట్.. కేదార్ నాథ్ యాత్ర నిలిపివేత..

- కేధార్ నాథ్ లో చిక్కుకున్న 16 వందల మంది యాత్రికులు



**న్యూఢిల్లీ , ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కుంభవృష్టి కురిపిస్తుంది. భారీ వర్షాలతో మందాకిని, అలకనంద, భగీరద నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో చార్ ధామ్ యాత్ర జరుగుతుంది. కేధార్ నాథ్ యాత్ర చేసేందుకు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న యాత్రికులు, శివ భక్తులు తరలివస్తున్నారు. రుద్రప్రయాగ్ జిల్లాలో ఉన్న కేధార్ క్షేత్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేధార్ నాథ్ ట్రెక్కింగ్ కు బయలు దేరిన యాత్రికులు మధ్యలో.. మరి కొంతరు కేధార్ నాథ్ క్షేత్రంలో చిక్కుకున్నారు. ఇప్పటి వరకు కేదార్ నాథ్ లో దాదాపు 16 వందల మంది యాత్రికులు చిక్కుకున్నారు. గౌరీకుండ్-కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ దారిలో చిక్కుకుపోయిన 3 వేల మందిని యాత్రికులను రెస్క్యూ టీమ్స్ రక్షించింది. ఇక కేదార్నాథ్ క్షేత్రం వద్ద చిక్కుకుపోయిన యాత్రికులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 5 (ఏం.ఎల్. 17) హెలికాప్టర్ల ద్వారా భక్తులను రక్షిస్తుంది. ఉత్తరాఖండ్ లో ఆకస్మిక వరదలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామికి హామీ ఇచ్చినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం పేర్కొన్నట్లు వెల్లడించారు. మరోవైపు తాజా పరిస్థితులపై ఉత్తరాఖండ్ స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ సమీక్షిస్తుంది. అటు కేంద్రం నుంచి కూడా కేంద్ర మంత్రి జేపీ నడ్డా సైతం ఉత్తరాఖండ్ పరిస్థితిపై సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు.

**కేధార్ నాథ్ లో విరిగిపడ్డ కొండచరియలు..** "కేదార్‌నాథ్‌లో దాదాపు 16 వందల మంది యాత్రికులు చిక్కుకున్నారు. మరో వైపు ఆకస్మికంగా ఘోరపరావ్, లించోలి, బడి లించోలి, భీంబాలి వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి ఈ ఘటనలో 18 మంది భక్తులు గల్లంతు అయ్యారు. గల్లంతైన వారికోసం హెలికాప్టర్లు, డ్రోన్లతో గాలిస్తున్న సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనలో లించోలి, భీంబాలి నుంచి రక్షణ శాఖ హెలికాప్టర్ల ద్వారా 42 మంది యాత్రికులను రెస్క్యూ చేసి.. సోన్ ప్రయాగ్ కు తరలించింది. దీంతో ముందస్తు జాగ్రత్తగా కేదార్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేశారు బి.ఆర్. ఓ. అధికారులు. మరో వైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు.. హరిద్వార్, తెహ్రీ, డెహ్రాడూన్ , చమోలీ జిల్లాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. హిమని నదులు నీటి ప్రవాహం క్షణ క్షణానికి పెరగడంతో.. దిగువనున్న దేవప్రయాగ్, రిషికేష్ , హరిద్వార్, హారికి పూరి పుష్కరిణి ఘాట్ లో ప్రమాదకరి స్థాయిలో వరద నీరు ప్రవహిస్తుంది. బుధవారం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. డెహ్రాడూన్ లో 4, హరిద్వార్ లో 4, తెహ్రీలో 3, చమోలీ జిల్లాలో 1, చనిపోయినట్లు బి.ఆర్. ఓ. అధికారులు తెలిపారు. మరో 50 మందికి పైగా గాయపడినట్లు వెల్లడించారు.

## 317 జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం



**హైదరాబాద్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** జీవో 317 పై క్యాబినెట్ సబ్ కమిటీ హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి అధ్యక్షతన సమావేశం అయింది. కమిటీ సభ్యులు రాష్ట్ర ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 317 జీవో పై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. ప్రతిపాదించిన అంశాలను సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో సంప్రదించి తుది నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది. అదేవిధంగా జీవో 46 కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి బెన్హార్ మహేష్ దత్ ఎక్కా, శివశంకర్ (రిటైర్డ్ ఐఎయస్ ), బుసాని వెంకటేశ్వరరావు (రిటైర్డ్ ఐఏఎస్) క్యాబినెట్ సబ్ కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్, జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన శ్రీసిటీ ఎండీ శ్రీసిటీ సందర్శనకు ఆహ్వానం



**శ్రీసిటీ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** శ్రీసిటీని సందర్శించాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆహ్వానించారు. రవీంద్ర సన్నారెడ్డి తన రెండు రోజుల అమరావతి పర్యటనలో భాగంగా సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శ్రీసిటీ ప్రగతిని తెలియచేస్తూ, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు అభివృద్ధి కార్యాచరణ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉద్యోగ ఉపాధి అవకాశాల సృష్టి తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పరిశ్రమల ఉత్పత్తులతో కూడిన 'మేడ్ ఇన్ శ్రీసిటీ' జ్ఞాపికను ముఖ్యమంత్రికి బహూకరించి, శ్రీసిటీని సందర్శించి పారిశ్రామిక ప్రగతిని వీక్షించాలని ఆహ్వానించారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు.మరో సమావేశంలో డీజీపీ ద్వారకా తిరుమలరావుని కలిసిన రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితులు మరియు కొత్తగా మంజూరైన శ్రీసిటీ అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణ భూమిపూజ అంశాలపై ఆయనతో చర్చించారు. విదేశీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు, విద్యార్థులు వున్న శ్రీసిటీ ప్రాంతాన్ని సురక్షితంగా వుంచుతూ శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్న పోలీస్ శాఖను ఆయన ప్రశంసిస్తూ, డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా వివిధ ముఖ్య శాఖల మంత్రులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులను ఆయన సచివాలయంలో కలిసి, శ్రీసిటీకి రావలసినదిగా ఆహ్వానించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనలో శ్రీసిటీ పాత్రను ప్రత్యక్షంగా వీక్షించాలని వారిని కోరారు.

## ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



**న్యూ ఢిల్లీ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూ శారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. 1940లో మదనపల్లెలో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి నృత్యంలో ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

## అర్జీదారులకు టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల భరోసా

- ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ
- జిల్లాలు, నియోజకవర్గాల్లోనే ఫిర్యాధులు స్వీకరించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు



**మంగళగిరి,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** నేడు మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. సీఎం స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున్న వినతిదారులు తరలివచ్చి సీఎంకు స్వయంగా అర్జీలను అందించారు. సీఎం ముందు నేరుగా తమ గోడును చెప్పుకుని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు చంద్రబాబు భరోసా కల్పిస్తూ వినతులన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని... రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండలం ప్రతి ఊరిలో భూ కుంభకోణం బయట పడుతోందన్నారు. రీసర్వే అస్తవ్యస్తంగా చేసి రికార్డులను తారుమారు చేసి ప్రజలు సమస్యల్లోకి నెట్టారన్నారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేయడం వలనే నేడు భూ సమస్యలతో బాధితులు పెద్ద ఎత్తున అర్జీలు తీసుకుని కేంద్ర కార్యాలయని వస్తున్నారని తెలిపారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అన్నారు. అన్ని వ్యవస్థలను 100 రోజుల్లో గాడిలో పెడతమాన్నారు. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వినతులు ఇచ్చేందుకు రాష్ట్ర నలుమూలల నుండి మంగళగిరి కేంద్రకార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలు, నియోజకవర్గాల్లోనే వినతులు తీసుకునేలా చర్యలు చేపడతామని అర్జీదారులకు సీఎం భరోసా ఇచ్చారు. పులివెందులలో తమకు ఐదు ఎకరాల పొలం ఉందని.. దాంట్లో అక్రమంగా మాజీ సీఎం జగన్ రెడ్డి బంధువులు మనోహర్ రెడ్డి, వారి అనుచరులు వాటర్ ట్యాంక్ కట్టారని... పొలందగ్గరకు వెళితే కొడుతున్నారని.. కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని కర్రెద్దుల విజయ నేడు మంగళగిరి ప్రధాన కార్యాలయంలో వినతి అందించారు. 2ANM లుగా ఉన్న తమను రెగ్యులర్ చేయాలని... సచివాలయాలు పెట్టి తమను తీసుకోకుండా కొత్త ANM లను తీసుకుని తమకు జగన్ రెడ్డి అన్యాయం చేశాడని తమకు పనికి తగిన జీతం ఇచ్చి రెగ్యులర్ చేయాలని వారు కోరారు. 100 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్నారని... కబ్జా నుండి ప్రభుత్వ స్థలాన్ని విడిపించాలని దానిపై మున్సిపల్ కమిషనర్ కు గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. తిరుపతి మున్సిపాలిటీకి చెందిన శ్రీ సాయి విష్ణు లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

## పేదలందరికీ పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

- హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు
- ఇంటి పట్టాల పేరుతో స్కాములకు పాల్పడ్డారు
- నిర్మాణానికిచ్చే సొమ్ములో కూడా జగన్ రెడ్డి కక్కుర్తి చాటుకున్నాడు
- కేంద్రం ఇచ్చే సొమ్మును తానిస్తున్నట్లు డ్రామాలాడాడు
- ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం



**మచిలీపట్నం,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేని రాష్ట్ర గనులు, భూగర్భ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మచిలీపట్నంలోని నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం. ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## తిరుమలకు చేరుకున్న మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి



**తిరుమల, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి రెండు రోజులు పర్యటనలో భాగంగా శనివారం రాత్రి తిరుమల చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి కి టీటీడీ ఓఎస్డి సత్రా నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు, డిఈ శ్రీనివాసరావు, ఎఈ లు మహేష్, శ్రీరామ్ రెడ్డి, ప్రోటోకాల్ కృష్ణయ్య తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## ఉత్తమ సేవలకు కేంద్రం గుర్తింపు

- దేశంలో తొలిసారి జీవన్‌ధాన్ అవార్డు అందుకున్న ఏపీ
- ఢిల్లీలో అవార్డు స్వీకరించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్ కె.రాంబాబు




**విజయవాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు జీవన్‌ధాన్ పథకంపై అవగాహన, అవయువాలు దానాన్ని ప్రోత్సహిస్తున్న ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే జాతీయ అవయువదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వానికి లభించిన జీవన్‌ధాన్ అవార్డును రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు స్వీకరించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా అవయువాలను దానం చేయడంతో పాటు, ప్రజలకు విస్తృత అవగాహణ కార్యక్రమాలు నిర్వహించిన సేవలను గుర్తించి దేశ వ్యాప్తంగా అందించే ఈ అవార్డులను తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కింది. ఈ అవార్డును కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ కె. పాల్, ఆరోగ్యశాఖ సెక్రటరీ ఎస్.హెచ్. అపూర్వ చంద్ర, డాక్టర్ అతుల్ గోయల్ చేతుల మీదుగా ఈ అవార్డును డాక్టర్ కె. రాంబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్పూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయువదానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

**వార్తాప్రభ - పంచాంగం**

**4-8-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : అమావాస్య సా.4.43 వరకు

నక్షత్రం : పుష్యమి ప.1.26 వరకు

వర్జ్యం : రా. 2.15 - 3.59 వరకు

దుర్ముహూర్తం : సా.4.51 నుండి 5.42 వరకు

రాహుకాలం : సా. 4.57 - 6.33 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.45కి

సూర్యాస్తమయం : 6.33కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు :

9347993188, 9666568661

● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి ఈరోజు సరైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈరోజు మీ ఆదాయం, ఖర్చుల మధ్య బ్యాలెన్స్ చేసుకోవాలి. లేకుంటే భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో ఈరోజు వ్యాపారం చేసే వారు కొత్త ప్రణాళికను రూపొందించొచ్చు. అది ఈరోజే పూర్తి చేయొచ్చు. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. ఈరోజు పాత స్నేహితుడు మీకు సహాయం చేయగలరు.

**మిధున రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా చేసే ప్రయత్నాల్లో విజయం లభిస్తుంది. ఈరోజు మీరు ఆఫీసులో మీ తోటి ఉద్యోగుల నుండి కొంత ఒత్తిడిని ఎదుర్కొంటారు. కానీ చింతించకండి, చిన్న విషయాలను పట్టించుకోకుండా నేర్చుకోండి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో ఈరోజు వ్యాపారులు కొన్ని సవాళ్లు ఎదుర్కొంటారు. ఉద్యోగులకు కార్యాలయంలో సోదరుడి సలహా అవసరం అవుతుంది. మీ తల్లి వైపు నుండి ఆర్థిక ప్రయోజనాలను పొందుతున్నారు.

**సింహ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు అకస్మాత్తుగా పాత స్నేహితుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. మీరు ఈరోజు ఎక్కడికైనా వెళ్లాలని ఆలోచిస్తున్నట్లయితే, మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈరోజు మీరు కార్యాలయంలో కూడా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు వృత్తిపరంగా మంచి ఫలితాలు సాధిస్తారు. మరోవైపు ఈరోజు మీ శత్రువుల సంఖ్య కూడా పెరగొచ్చు. ఈరోజు కొత్త ఆదాయ వనరులు కనిపిస్తున్నాయి. అయితే మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి.

**తులా రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కార్యాలయంలో మార్పు కోసం చేసే ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. ఈరోజు మీ పిల్లల నుండి కొన్ని శుభవార్తలను అందుకోవచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో సానుకూల ఫలితాలను పొందుతారు. మీ కుటుంబంలో కొన్ని శుభ కార్యక్రమాలు జరగొచ్చు. మీ డబ్బు కూడా ఖర్చు అవుతుంది. ఏదైనా ఆగిపోయిన వ్యాపార ప్రణాళిక కూడా ఈరోజు బలాన్ని పొందుతుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారు. మీ కుటుంబంలో ఏదైనా వివాదాలు జరుగుతున్నట్లయితే, అది తిరిగి మళ్లీ ప్రారంభం కావొచ్చు. మీ తల్లిదండ్రుల సలహాతో దీనిని ముగించాల్సి ఉంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో కళ, సాహిత్య రంగాలలో ఉండేవారు తాము చేసే ప్రయత్నాలలో మంచి విజయం సాధిస్తారు. ఈ మధ్యాహ్నం కొంత వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందొచ్చు. దీని కోసం మీరు కొంత ప్రయాణం చేయాల్సి రావొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కొత్త ఆదాయ వనరులు లభిస్తాయి. మీరు ఎక్కడైనా పార్ట్‌టైమ్‌గా పనిచేయాలని ఆలోచిస్తుంటే, మీకు దాని కోసం కూడా సమయం దొరుకుతుంది. ఈరోజు పెద్దల సహాయంతో, మీరు ఆస్తిలో లాభాన్ని పొందుతారు.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388

విజయ మిల్క్ పార్లర్

కుమార్ మిల్క్ చిన్నకోటవారి చౌక్, విజయవాడ-1

మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.

డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

VIJAYA Simply the Best



Satish : 8019483304 - Ranga : 9247284050

దివ్యసాయి ఎలక్ట్రికల్స్

DIVYASAI ELECTRICALS

WHOLESALE & RETAIL ELECTRICAL GOODS

Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001

VIHAN GM legrand FINECAB



## వైరల్ జ్వరాలు నేపథ్యంలో నందిగామలో ఉచిత వైద్య శిబిరం



**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** పలు ప్రాంతాల్లో వైరల్ జ్వరాలు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అధికారులు స్పందించారు. చేవేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నందిగామ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాలుగు వైద్య బృందాలను ఏర్పాటు చేసి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అనుమానం ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామపంచాయతీ సహకారంతో సానిటేషన్ నిర్వహించడంతో బావుల్లో క్లోరికేషన్ కూడా చేయించారు. దోమల నివారణకు మురికికుంటల వద్ద ఎబేటును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొడ్డు చిన్నబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి ప్రదీప్ కుమార్ ఆరోగ్య విస్తరణాధికారి జీవీ వి సత్యనారాయణ సూపర్వైజర్లు పైడేశ్వరమ్మ లక్ష్మీ కుమారి ప్రభాకరరావు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొతేపల్లి లో ప్రపంచ తల్లిపాల దినోత్సవం ర్యాలీ



**మచిలీపట్నం,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా బందరు మండలం తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని పొతేపల్లి గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తల్లిపాల విశిష్టత గురించి అంగన్వాడీ కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు. పసిపిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచే గుణం తల్లిపాలలో ఉందని వివరించారు. ఆరు నెలల వరకు తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు అందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యసిబ్బంది తల్లిపాల లో ఉండే పోషకాలు గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాటం మధుసూదన్ రావు బండి వీర వెంకట శివ అంగన్వాడీ కార్యకర్తలు కేవీ కరుణ ఏ లక్ష్మీ ఏ శివ పార్వతి ఎం ఎస్ కె వీరమాధురి ఆశా కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్ సి ఇవ్వాలి

● ఆర్ బి ఎస్ జాతీయ కార్యదర్శి ● వి ఎస్ కే జనార్దన రావు డిమాండ్



**విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధానంగా ఉంటూ లోక కళ్యాణార్థం నిస్వార్థపర తత్వంతో తమ జీవితాలను సమాజానికి అంకితం చేసేవారు బ్రాహ్మణులనే విషయం అందరికీ తెలిసిందేనని ఆర్ బి ఎస్ జాతీయ కార్యదర్శి వెంపటి శ్రీకృష్ణ జనార్దనరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. మా జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్య నరసాపురం కేంద్రంగా కోట్లాది రూపాయల ఆస్తులను గురుకుల పాఠశాలకు బదులకు గుడులకు మసీదులకు చర్చిలకు వితరణగా అందించారని మూడు కోట్ల రూపాయలతో కలియుగ వైకుంఠధామంగా దేశంలో మూడవదిగా విరాజిల్లే శ్రీ సూర్యలక్ష్మి నారాయణ దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారని సుదీర్ఘకాలం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలందించిన ఆయన పలు అవార్డులు పొందారన్నారు. కరోనా సమయంలో వందలాది కుటుంబాలను ఆయన ఆదుకున్నారని నిస్వార్థపరుడైన ఆయన బయట సపోర్ట్ లేకుండా సింగల్ హ్యాండ్ తో తమకున్న అపారమైన అనుభవంతో పోల్ మేనేజ్మెంట్ ద్వారా ఏ ఎన్నికల నైనా ఢీకొట్ట కలిగిన సత్తా ఆయనకు ఉన్నదన్నారు. ఎన్నికలు వస్తాయి పోతాయని నరసాపురానికి బుడ్డయ్య అంటే ఒక బ్రాండ్ అని బ్రాహ్మణ సామాజిక వర్గ పరంగా ఎమ్మెల్సీ గా సేవలందించేందుకు ఆయన అర్హుడు అన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజిక వర్గ కుటుంబాలతో పాటు ఇది మీడియా రంగంలోనూ పలు శాఖల గజిటెడ్ నాన్ గెలిచాడు ఉద్యోగులతో అధికారం ఉన్నా లేకున్న అదే సంబంధ బాంధవ్యాలను కొనసాగించ గలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీకి తమ ఎంతో సేవ చేసామని సేవకు ప్రతిఫలం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. అధికారం లేక గత ప్రభుత్వాల పరిపాలనలో ఎంతో ఇబ్బందులు పడ్డామని అధికారం వచ్చాక బుడ్డయ్య రాజీనామా చేయటం అంటే బాధాకరంగా ఉన్నదన్నారు. ఈనాడు గ్రామంలో టిడిపి పార్టీకి చెందిన గ్రామ కమిటీ ఆయనకు మద్దతుగా రాజీనామా చేసిందంటే అందరి చూపు నరసాపురం వైపు మళ్ళింది అని చెప్పారు. గ్రామాలలో కార్యకర్తలకు భరోసాగా నాయకులు ఉంటారని ఏ కష్టం వచ్చినా ఆ రాజకీయ పార్టీ నాయకునికి చెప్పుకుంటారని అందువలననే ఈనాడు పల్లెప్రాంతాలలో రాజకీయ పార్టీలు బలంగా ఉంటాయని అధికారం ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఆ నాయకులే పార్టీ కేడర్ ను కాపాడుకుంటూ వస్తారని ఇది ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. బుడ్డయ్య అంటే నరసాపురం టిడిపి పార్టీకి కట్టని కోటని అలాంటి వ్యక్తి రాజీనామా అంటే మిలియన్ డాలర్ల ప్రశ్న అని ఈనాడు ఏ నలుగురు కలిసినా ఆయన గురించే మాట్లాడుకుంటున్నారన్నారు.

## చట్టాల సవరణల పై న్యాయవాదులు గళం విప్పాలి - ఐ ఎ ఎల్ పిలుపు




**విజయవాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రజల హక్కుల్ని కాల రాసే విధంగా ఉన్న చట్టాల సవరణ పై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని దీని పై దేశ వ్యాపితంగా న్యాయ వాదులు తమ గళం విప్పాలని, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఎ ఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ సురేష్ బాబు సూచించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం నాడు స్థానిక కార్యాలయం నందు జరిగింది. పాలక బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు ప్రాంతాల మధ్య విభజన తెస్తూ ఉందని ఆ క్రమంలోనే బ్రిటీష్ కాలం నాటి చట్టాల సవరణ పేరుతో పాలకులకు అనుగుణంగా సవరణ చేశారని, ఇది పౌర హక్కుల్ని, ప్రశ్నించే హక్కుల్ని కాలరాయడమే అని వివరించారు. భూ హక్కు సవరణ చట్టం రద్దు చేయడం హర్షించ దగ్గదని అన్నారు. గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు, అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయ వాదుల హక్కుల రక్షణ ,సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. కర్నూల్ , విశాఖ ప్రాంతాల్లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం మహాసభలు త్వరలో జపాన్ లో జరుగనున్నాయని వివరించారు. కేరళ రాష్ట్రంలో సభవించున వరదల బాధితుల సహాయార్థం అసోసియేషన్ తరుపున విరాళాలు అందజేయాల్సి ఉందని అన్నారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు కె పరమేశ్వర రావు, వి చంద్రశేఖర్, వెలుగూరి రాధాకృష్ణ, వెంకట్ తదితరులు మాట్లాడారు. వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

## దళిత యువకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా( అంబేద్కర్ )రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ డిమాండు



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవములో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన చాపల అజయ్ కుమార్, కాపు కులానికి చెందిన చక్ర లక్ష్మి చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆగస్టు ఒకటి సాయంత్రం 6 గంటల సమయంలో చక్ర లక్ష్మి కాలేజీ అయిపోయిన తర్వాత అజయ్ కుమార్ తో కలిసి బయటికి వెళ్లింది రాత్రి చాలా సమయం గడిచిపోవడంతో చక్రలక్ష్మి ఇంటికి వెళితే పెద్దలు ఏదైనా చేస్తారని భయపడి వెళ్లడానికి నిరాకరించడంతో,అజయ్ కుమార్ తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. రెండో తారీకు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చక్రలక్ష్మిని ఒప్పించి, ధైర్యం చెప్పి,వారి ఇంటి వద్ద దింపాడు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాడితో రాత్రంతా ఇంటికి రాకపోవడంతో లక్ష్మి బంధువులు, తల్లిదండ్రులు ఆమెను హింసిస్తున్నారని స్నేహితుల ద్వారా తెలుసుకొని మూడో తారీకు తెల్లవారు జామున అజయ్ కుమార్ చక్రలక్ష్మి ఇంటికి వెళ్లగా ఆమె తల్లిదండ్రులు బంధువులు అజయ్ కుమార్ ను తాళ్లతో కరెంట్ స్తంభానికి బంధించి చిత్ర హింసలకు గురిచేయ్యటమే కాకుండా అడ్డుకొన్న బంధువులు కూడా కొట్టి గాయపర్చారు. బందీగా ఉన్న అజయ్ ను విడిపించిన పోలీసులు మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బాధితుని ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడిన పిట్టా వర ప్రసాద్,బాధితుడి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షత గాత్రులకు, తక్షణ సహాయం అందించాలని,నిందితులపై ఎస్సీ ఎస్టీ తోపాటు హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## కూడూరులో ప్రపంచ తల్లిపాల దినోత్సవం



**పెడన,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రపంచ తల్లిపాల దినోత్సవం పెడన మండలం కూడూరు గ్రామంలో శనివారం నిర్వహించారు. తల్లిపాల విశిష్టత గురించి అంగన్వాడీ కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు. పసిపిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచే గుణం తల్లిపాలలో ఉందని వివరించారు. ఆరు నెలల వం-కు తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు అందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు కే నాగ లక్ష్మి ఎం జయశ్రీ మహిళా పోలీసు లక్ష్మి ఏ ఎన్ ఎం రూపవాణి వైద్య ఆరోగ్యసిబ్బంది మణెమ్మ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో అరుదైన గుర్తింపు...రమేష్ కు హెచ్ టీయూ గౌరవ డాక్టరేట్



**గూడూరు,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** సంఘసేవలో గూడూరుకు చెందిన ఇనుగుంట రమేష్ కు అరుదైన గుర్తింపు లభించింది. హోప్ థియోలాజికల్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం వెందోడులో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ఇండియన్ హెల్త్ కేర్ జాబ్స్ సంస్థను స్థాపించి వివిధ ఆసుపత్రుల్లో సుమారు 500 వందల మందికి పైగా డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. అలాగే ప్రగతి సేవా సంస్థలో భాగమై ఎంతో మందికి అనాధలకు అన్నదానం, వస్త్రదానం, వికలాంగులకు వీల్ చైర్లు తదితరాలను దాతల సహకారంతో అందించారు. ప్రస్తుతం అంతర్జాతీయ మానవ హక్కుల సంక్షేమ సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూ, జర్నలిస్టుగా పనిచేస్తూ బాధితుల పక్షాన నిలిచి ఎన్నో సమస్యలు పరిష్కరించారు. అలాగే హెచ్ డీ ఎఫ్ సీ సంస్థలో పార్టనర్ గా పనిచేస్తూ ఎంతో మందికి బీమా సదుపాయం, అడ్వయిజర్లకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. అందుకుగాను వీరి సేవలను గుర్తించి హెచ్ టీ యూ నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ డాక్టరేట్ ను హైదారాబాద్ త్యాగరాయ గానసభలో జరిగిన కార్యక్రమంలో హెచ్ టీయూ చైర్మన్ ఎ. డేవిడ్ పాల్, రిటైర్డు ఐ ఏ ఎస్ చంద్రవదన్, రిటైర్డు న్యాయమూర్తి బి. మధుసూదన్, మాజీ మంత్రి వేణుగోపాలాచారి చేతులు మీదుగా అందుకున్నట్లు రమేష్ మీడియాకు వెల్లడించారు.

## కేరళ వయనాడ్ బాధితులకు సహాయ నిధి వసూలు

● స్పందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన సిపిఎం

**కాకినాడ, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** కేరళ వయనాడ్ బాధితులకు సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిజిహెచ్ నాన్ స్టాప్ కౌంటర్ వద్ద సహాయ నిధి వసూలు చేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, నగర కన్వీనర్ పలివెల వీరబాబు లు మాట్లాడుతూ ఇటీవల భారీగా కురిసిన వర్షాల వల్ల కేరళ వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సం సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి బాధితులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలను, పౌరసమాజాన్ని భాగస్వాములను చేసుకుని రిలీఫ్ చర్యలు చేపట్టాలన్నారు. మీడియా లో వస్తున్న కథనాలు హృదయ విదారకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా వాదులు ముందుకు వచ్చి కేరళ వయనాడ్ ప్రకృతి బీభత్స బాధితుల సహాయ నిధికి తమవంతు సహకారం అందించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. నగరంలో సహకరించిన ప్రజలకు సిపిఎం తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, కె. నాగజ్యోతి , దుంపల ప్రసాద్ లతో పాటు చంద్రమళ్ళ పద్మ, నాగాబత్తుల సూర్యనారాయణ, అనపర్తి ఏడుకొండలు, తలుపులమ్మ, వాసు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తమపై మాధ్యమాల్లో దుష్ప్రచారం

● ఎస్పీకి ఫిర్యాదు చేస్తాను ● నాపై ఎటువంటి కేసులు లేవు



**కాకినాడ, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** తనను మోసగించిన వారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని అలాగే తనపై కేసులు నమోదు చేసి జైలులో ఉంచారంటూ చేస్తున్న దుష్ప్రచారంలో ఎంత మాత్రం నిజం కాదని సాయి సిరి టెక్నాలజీస్ సీఈవో కొప్పిశెట్టి షణ్ముఖ్ సుదర్శన్ అన్నారు. తనను వ్యాపార పరంగా బెదిరించి తన సంస్థను లాక్కున్న కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామానికి చెందిన గీసాల శ్రీనివాస్ అతని కుమారులు ఆనంద్, వీరబాబులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు సుదర్శన్ తెలిపారు. తనపై కేసు పెట్టారని జైల్లో ఉంచినట్లుగా సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం పాల్పడుతున్న ఈ ముగ్గురి తీరును ఖండిస్తూ శనివారం కాకినాడలో స్థానికంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.తాను సుమారు 8ఏళ్ల నుండి హైదరాబాదులో సాయిసిరి టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా చేసుకున్నానన్నారు. 2022లో కాకినాడలో గీసాల శ్రీనివాస్ అతని కుమారులు ఆనంద్, వీరబాబులతో ఒక బ్రాంచ్ని ఏర్పాటు చేశానన్నారు. కొద్దిరోజులు బాగానే నడిచిన తర్వాత వారు అవకతవకలకు పాల్పడుతున్నారని తాను గుర్తించి అడగడంతో నాటి నుండి బెదిరింపులకు దిగారన్నారు. తనను తన భార్య రేఖని ఇంటికి పిలిచి సంస్థకు మీకు ఎటువంటి సంబంధం లేదని ఇక్కడ నుంచి వెళ్ళు అని లేని పక్షంలో చంపేస్తామని బెదిరించడంతో తాము అక్కడ నుంచి వెనుతిరిగామన్నారు. అప్పటి నుంచి వీరు కొందరు వ్యక్తుల ద్వారా బెదిరింపు ఫోన్లను చేస్తూ ఇబ్బందులు పెట్టడంతో తనను అరెస్టు చేని కేసు నమోదు చేశారని ప్రచార మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నారని సుదర్శన్ చెప్పారు. తన పరువుకు భంగం కలిగించడంతో వారిపై పరువు నష్టం దావా వేస్తానని సుదర్శన్ చెప్పారు. సుదర్శన్ భార్య రేఖ మాట్లాడుతూ తనను ఇంటికి పిలిచి ఇంతవరకు ఎనిమిది మందిని చంపానని నిన్ను చంపితే తొమ్మిది వ్యక్తివు అవుతావంటూ గీసాల శ్రీను బెదిరించారని రేఖ తెలిపారు. అలాగే తన ద్వారా సుదర్శన్, సాయి సిరి సంస్థపై దుష్ప్రచారం చేయిస్తున్నారంటూ తెలంగాణకు చెందిన రమేష్ అనే యువకుడు పేర్కొన్నారు. ఇందులో అక్రమాలు తాము చేయలేదని తమను మోసం చేసిన గీసాల శీను అతని కుమారులు ఆనంద్, వీరబాబులపై చర్యలు తీసుకోవాలని సుదర్శన్, రేఖ రమేష్లు విజ్ఞప్తి చేశారు.

## బురదమయంగా మారిన రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు



**గిద్దలూరు, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణం, నంద్యాల ఒంగోలు హైవే రోడ్డులోని బాలాజీ నగర్ మొదటి లైన్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు బురద మయంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ రోడ్డుపై నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇక స్కూలుకి వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డుపై నడిచి వెళుతున్న సమయంలో క్రింద పడిపోతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు పట్టించుకోని రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## పొగ త్రాగుట ఆరోగ్యానికి హానికరం



**కృత్తివెన్ను,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** టుబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ కార్యక్రమం లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు పొగ తాగడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలి నిర్వహించారు.విద్యార్థులు పొగాకు వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ మరియు టోఫీ టీం లీడర్ జల్లా రాజ్య లక్ష్మి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాజ్య లక్ష్మి, యేసు బాబు,మురళీ కృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధన మానసిక దివ్యాంగుల సంస్థను సందర్శించిన సివిల్ జడ్జ్ ప్రదీప్



**వలిగొండ:ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల టేకులసోమారం గ్రామంలోని సాధన మానసిక దివ్యాంగుల సంస్థను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అడిషనల్ జూనియర్స్ చందనాలు సందర్శించడం జరిగింది.ఉన్నవారికి వసతులు మరియు ఇక్కడ ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ..సమాజంలో దివ్యాంగుల వారికి సేవలు చేసిన సంస్థను కొనియాడారు మరింత ఎక్కువమందికి సేవల్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్ రెడ్డి ప్యానల్ లాయర్%ఽ%బార్ అసోసియేషన్ కోశాధికారి,మసాయిదిప్డల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ బాధ్యులు,కోర్టు సిబ్బంది,పోలీసులు సంస్థ బాధ్యులు మీనాక్షి,కందుల కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**జగద్గిరిగుట్ట ఆగస్టు 3 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ లో ఎన్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎన్ కేర్ ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్లలేని వృద్ధులకు, వికలాంగులకు ఆయా ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వలన ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ కేర్ ఆసుపత్రి డాక్టర్లు బృందం వంశీ రెడ్డి, బంధవి రెడ్డి, విజయ , శరణ్య. ఉదయ్‌లి నాగేంద్ర. ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు కొలుకుల లిజైహింద్, పాపయ్య గౌడ్, వెంకటేష్, నరసింహారెడ్డి, విటల్ ముదిరాజ్, దాసు, బ్రహ్మానంద చారి, యాదగిరి, గణేష్, నాగరాజు, సంపత్ రెడ్డి, రాజేష్, వినోద్, విగ్నేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బెంగాలీ భోజన స్టాల్స్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం



లో రెండు రోజులు శిల్పారామం మరియు బెంగాలీస్ ఇన్ హైదరాబాద్ వారి సంయుక్త నిర్వహణ లో ఎస్పీర్మితి -04 సాంస్కృతిక ప్రదర్శనలు మరియుచేనేత హస్తకళలు మరియు బెంగాలీ భోజన స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగినవి.ఈ కార్యక్రమానికి చందనాఖాన్‌విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ సుబీర్ కుమార్ చౌదరి,సుపర్ణ సేన్,శిల్పారామం ఇంచార్జి జనరల్ మేనేజర్ అంజిరెడీ,పార్థ ప్రతిమ్ మల్లిక్ , సుచిస్మితా,తరుణ్,శాంతను ముఖేర్జీ మొదలైన బెంగాలీలు జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభించారు.పెయింటింగ్ ప్రదర్శనకూడా నిర్వహించారు.బెంగాలీ రాష్ట్రానికి చెందిన బెంగాలీ డిజైన్స్ తోహౌకుర్తా, పైజామా,చేనేత చీరలు, డ్రెస్సులు,నగలు,వివిధ రకాల బెంగాలీ వంటకాలు,తీపి రుచులు,ఎన్నో సందర్శకులను ఆకట్టుకున్నవి.

# జీర్ణోద్ధరణ కార్యక్రమానికి 51 వేల రూపాయలను విరాళం అందజేసిన పల్లపోతు వాసు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం,



శుక్రవారం పుట్టినరోజు జరుపుకుంటున్న, వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సమన్వయకర్త పల్లపోతు శ్రీనివాస్ కవితా లక్ష్మీ ద్వితీయ పుత్రిక లక్ష్మీ శరణ్య ఈ సందర్భంగా వారు ఒక మంచి కార్యక్రమం చేయాలని కోరికతో, కొత్తగూడెం పట్టణంలో పాండురంగ భజన మందిరం లో,జీర్ణోద్ధరణఅనే ఒక పవిత్ర కార్యక్రమానికి తనవంతు, ఉడతా భక్తిగా, అక్షరాల యాభైఒక్క వేలరూపాయలను ఆర్థిక సహాయం అందించారు చిరంజీవి లక్ష్మీ శరణ్యకు, షిరిడి సాయినాధుడి కరుణ కటాక్షాలు మెండుగా ఉండాలని కోరుకుంటూ, పూజారులు లక్ష్మీ శరణ్య కు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# తేరాపంత్ యువక్ పరిషత్ మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్



**హైదరాబాద్ :ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 11వ యుగప్రధాన్ ఆచార్యశ్రీ మహాశ్రమంజీ జీ ఆశీస్సులతో అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ మార్గదర్శకత్వంలో తేరాపంత్ యువక్ పరిషత్ నెల రోజుల పాటు మెగా రక్తదాన డ్రైవ్ ను నిర్వహించింది. రక్తదానం ప్రాముఖ్యత గురించి, దాని మార్గంలో మానవాళికి సహాయం చేయడం గురించి అవగాహన కల్పించడానికి హైదరాబాద్ లోని 23 బ్లడ్ బ్యాంక్ల సహాయంతో మొత్తం 42 రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తేరాపంత్ యువక్ పరిషత్ ప్రెసిడెంట్ అభినందన్ నహతా స్ఫూర్తితో, ఆయన క్యాబినెట్, పరిషత్ వాలంటీర్లు సాధారణ ప్రజానీకానికి రక్తదానం గురించి అవగాహన కల్పించడానికి కళాశాలలు, పరిశ్రమలు, ఎంఎన్ సీ , హౌసింగ్ సొసైటీలు, మతపరమైన ప్రదేశాలతో సహా వివిధ ప్రదేశాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. మొత్తం నెలలో 350 కంటే ఎక్కువ మంది దాతలు లొకేషన్లలో మొదటిసారిగా దాతలుగా ఉన్నారు మరియు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న అన్ని వయస్సుల వారు ఈ ఉదాత్తమైన ప్రయత్నానికి ముందుకు వచ్చారు. కార్మికులు, ఐటీ నిపుణులు, విద్యార్థులు లేదా గృహిణులు కావచ్చు వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు గొప్ప ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ రిథమ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ రాహుల్ శ్యాంసుఖ (మాజీ టి వై పి ప్రెసిడెంట్) మరియు ఆశిష్ డాక్లను హైదరాబాద్ కన్వీనర్ మనోజ్ జైన్ (బ్లడ్ బ్యాంక్) మరియు శ్రేనిక్ గోల్చా (ఎంబీడీడీ రిథమ్) చేరారు. ఈ ఉదాత్తమైన రక్తదానాన్ని విజయవంతంగా అమలు చేయడానికి గొప్ప కృషి చేశారు. వైస్ ప్రెసిడెంట్ మనీష్ పటాప్రీ, వినయ్ నహతా, సెక్రటరీ అనిల్ దుగర్, వైస్ సెక్రటరీ జినేంద్ర సేథియా , సౌరభ్ భండారీ, ఆర్గనైజేషన్ మినిస్టర్ జినేందర్ బైద్ వివిధ శిబిరాలను సందర్శించి, ఈ ఉదాత్తమైన పనిలో అద్భుతమైన పని చేస్తున్న వాలంటీర్లు , దాతల మనోధైర్యాన్ని పెంచారు. ఒల్విన్ వైర్స్ , కేబుల్స్ ఏకైక ఈవెంట్ స్పాన్సర్గా వ్యవహరించారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీవాస్ ఝున్వర్ మొత్తం బృందం చేసిన కృషిని ప్రశంసించారు. ఎన్ టీ టీ డేటా యొక్క ఇజ్రాయెల్ , మనీషా, శిల్పా గుప్తా, యశ్వంత్ మరియు సాయిలతో కూడిన వారి సి ఎస్ ఆర్ బృందంతో పాటు, అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత , సావిత్రి జీ వారి వారి స్థానాల్లో శిబిరాలకు అధ్యక్షత వహించి దాతలను ప్రశంసించారు. మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్, తేరాపంత్ మహిళా మండల్, సికింద్రాబాద్ సభ మరియు టి టి ఎఫ్ మద్దతుతో డీవీ కాలనీ తేరాపంత్ భవన్లో నిర్వహించిన ప్రత్యేక మహిళా శిబిరం పట్ల మహిళలు గొప్ప ఉత్సాహం మరియు భాగస్వామ్యాన్ని ప్రదర్శించారు. కోటి విద్యా మందిర్ స్కూల్ ట్రస్టీ శ్రీ సచిన్ జీ సోనీ రికార్డు స్థాయిలో 108వ సారి రక్తదానం చేసి సమాజంలోని వివిధ వయసులు, రంగాలలోని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అతను నిజంగా మొత్తం సమాజానికి స్ఫూర్తి. తేరాపంత్ కిషోర్ మండల సభ్యులు, ప్రాంజల్ దుగర్, సమ్యక్ కొఠారి, రిషబ్ చిందాలియా, జై పించా, గౌరగ్ ఘోడావత్, గౌరవ్ కొఠారి, ప్రతీక్ కొఠారి తదితరులు ఎంతో ఉత్సాహంతో తమ సేవలను అందించారు. మహిళా మండల సభ్యురాలు శకుంతల బుచ్చా, శ్వేతా సేథియా, సునీతా బోత్రా తమ సేవలందించారు. జైన్ సేవా సంఘ్ ప్రెసిడెంట్ యోగేష్ సింఘి, టీపీఎఫ్ సౌత్ జోన్ ప్రెసిడెంట్ మోహిత్ బైద్, తేరాపంత్ మహిళా మండల్ ప్రెసిడెంట్ కవితా ఆచా మరియు వారి బృందం, తెలిసిన శ్రావక్ నవరతన్ మహ్నోత్, షీల్ కుమార్ జైన్, వినయ్ జంగిద్ మరియు వినీత్ గిరియా నుండి వివిధ శిబిరాలను సందర్శించి తమ సహాయాన్ని అందించారు. దాతలు. అమిత్ నహటా మరియు రాహుల్ గోల్చా ప్రింటింగ్ సంబంధిత శాఖను నిర్వహించారు. అరిహంత్ గుజ్రానీ మరియు కుశాల్ భన్సాలీ డిజైనింగ్ మరియు ప్రింటింగ్ విభాగానికి తమ సేవలను అందించారు. డేటా మేనేజ్మెంట్ను ప్రకాష్ దుగర్ నిర్వహించారు. రాజేంద్ర బోత్రా, మీనాక్షి సురానా మరియు అరిహంత్ గుజ్రానీ మీడియా విభాగాన్ని నిర్వహించారు. రక్తదాతలందరికీ డోనర్ సర్టిఫికెట్తో సత్కరించారు

# మనస్థాపానికి గురై మైనర్ బాలిక ఆత్మహత్య.



**జవహర్ నగర్, ఆగస్టు,03:(వార్తా ప్రభ)**మనస్థాపానికి గురైన ఓ మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మైనర్ బాలిక అదే కాలనీకి చెందిన శివతో ప్రేమ పేరుతో వేధించబడి మనస్థాపం చెంది గురువారం రాత్రి అమ్మాయి ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. సభ్యులు ఇంటికొచ్చి చూసేసరికి ఇంటికి లోపలి నుండి తాళం వేసి ఉండటాన్ని గమనించి, కూతురి కోసం ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో తలుపులు పగులగొట్టి చూసేసరికి హాలులో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో వేలాడుతూ ఉంది. 18 సంవత్సరాలు కూడా నిండని తన కుమార్తెను ప్రేమిస్తున్నానని నమ్మించి, ప్రేమ పట్ల ఆసక్తి కలగజేసి, తన కుమార్తె మనస్థాపం చెందేలా చేసి, ఆత్మహత్యకు ప్రేరేపించిన శివపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు శుక్రవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని కుషాయిగూడ ఏసిపి మహేష్, జవహర్ నగర్ సిఐ నాగరాజు, పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా బోడ స్వామి



**నల్గొండ:ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్లు భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా బోడ స్వామిని ప్రకటించి నియామక పత్రాల ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.జిల్లా చైర్మన్ నియామక పత్రాన్ని శనివారం ఎస్సీ సెల్ విభాగం కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా అందజేశారు.మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన,నమ్మకంతో బాధ్యతలు కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి అదేవిధంగా ఎస్సీ సెల్ విభాగం కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతాం కి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి,ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను నమ్మి బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తానని బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడతానని మంత్రుల శాసనసభ్యుల చైర్మన్ ప్రోత్సాహంతో ముందుకు వెళుతూ సలహాల సూచనల శక్తి మేరకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక ఆంజనేయులు,టిపిసిసి సభ్యులు మేడి నరేష్,పార్టీ సీనియర్ నాయకులు బోడ శ్రీను,కురుపాటి గణేష్,పెరిక చిట్టి,రాధారపు దశరథ,మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సాయం ఏది

- పత్తాలేని రైతుబంధు
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- భూక్య రాజేష్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తల తోక లేని పాలనగా నడుస్తుందని సుజాతనగర్ బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు జూన్ మొదటి వారం నుంచి వ్యవసాయ పనులు ప్రారంభమైనప్పటికీ ఆగస్టు నెల వచ్చేనాటికి కూడా రైతులను ఆదుకునేటటువంటి రైతుబంధు పథకాన్ని పక్కదారి పట్టించి , రైతు భరోసా అని చెప్పి, కౌలు రైతు సాయం అని చెప్పి ఇంతవరకు దాని యొక్క విధివిధానాలను ఖరారు చేయకుండా కాలక్షేపం చేస్తూ రైతులను నిండా అప్పుల ఊబిలో కాంగ్రెస్ ప్రభుత్వం వారు ముంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గత బి.ఆర్ స్ హయాంలో అమలులోకి వచ్చినటువంటి రైతుబంధు పథకాన్ని రైతులకు సాయపడే విధంగా రైతులకి పెట్టుబడికి ,ఎరువులకు కూలీలకు, చెల్లించుకునే విధంగా ఏర్పాటు చేసినటువంటి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేటటువంటి కుట్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు రైతు ప్రభుత్వం అని చెప్పి రేవంత్ రెడ్డి సర్కారు కేవలం రుణమాఫీ పైన దృష్టి పెట్టి చిన్న, సన్నకారు రైతులను అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు.చిన్న ,సన్న కారు కౌలు రైతులను దృష్టిలో పెట్టుకుని వారికి సకాలంలో పెట్టుబడి సాయం అందించినట్లయితే వారికి ఎంతో సహాయం చేసినట్టు అవుతుంది. అది వదిలేసి విధివిధానాలు ,ప్రజాభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేస్తున్నటువంటి మన జిల్లా మంత్రులను ఇప్పటికైనా ఈ పథకంపై దృష్టి పెట్టి త్వరితగతిన పథకం అమలు అయ్యే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు పంటలు వేసి మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వ్యవసాయ శాఖ అధికారులు ఎంత విస్తీర్ణంలో పంట చేశారు ఎన్ని ఎకరాలు సాగు చేశారని వివరాలు నమోదు చేసి ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక అందించకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం గా కనిపిస్తున్నదాని అన్నారుఈ విషయంలో ఇంకా జాప్యం జరిగితే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ,నాయకులు, రైతు సోదరులతోనే మంత్రుల ఆఫీసులను ,ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ప్రజల అవసరాల దృష్ట్యా మంచినీటి సరఫరాకి అంతరాయం కలిగించకండి

## -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 3 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ ప్రాంతాలకు చెందిన వాటర్ టాంకర్ యజమానులు శనివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పెరుగుతున్న కాలనీలకు మంచినీటి ఎద్దడి ఉన్నందున శుక్రవారం కొన్ని కారణాల వలన వివిధ ప్రాంతాలలో వాటర్ సంపులను ప్రభుత్వ అధికారులు సీజ్ చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కి తెలియజేయగా ఆయన వెంటనే స్పందిస్తూ తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సీజ్ చేసిన వాటర్ సాంపులను యధావిధిగా కొనసాగించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, చంద్ర శేఖర్,రమేష్, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్కొనారు.

# డిప్యూటీ మేయర్ ని కలిసిన నూతన శ్రీ హెూమ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు



**నిజాంపేట్ ఆగస్టు 3 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద బాచుపల్లి శ్రీ హెూమ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నూతన కమిటీ యూత్ అసోసియేషన్ సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హెూమ్స్ కాలనీ నూతన యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రామోజీ రావు, హెూనొరరి ప్రెసిడెంట్ తాళ్లూరి ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ చౌదరి, జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి, ట్రెజరర్ కిరణ్, జాయిన్ ట్రెజర్ శశి భూషణ్, కల్చర్ %ఽ% స్పోర్ట్స్ రజినీకాంత్, అనిల్ కుమార్, హర్ష, శ్రీకాంత్ రెడ్డి,మాధవ్, సీనియర్ అడ్వైజర్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల మాయాజాలం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురువారం నాడు కొత్తగూడెంలోని కోపరేటివ్ సొసైటీ ఎరువుల లారీలు దిగుమతి కొరకు



లక్ష్మీదేవిపల్లి మండలంలోని మార్కెట్ యార్డ్ కి చేరుకున్నాయి వాహనంలోని ఎరువుల బస్తాలను గోడంలో నిలువ ఉంచి సొసైటీ ద్వారా రైతన్నలకు అందించాల్సిన అవసరం ఉంది కానీ కొత్తగూడెం కోపరేటివ్ సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు రైతులకు అందవలసిన సబ్సిడీ ఎరువులను దళారులకు అప్పజెప్తున్నారు ఇటువంటి సంఘటనలు గతంలో కోకళ్ళలుగా జరిగాయని విమర్శలు ఉన్నాయి ఇదంతా సొసైటీ పెద్ద సారు కనుసన్న లోనే జరుగుతుందట రైతులకు అందవలసిన ఎరువుల బస్తాలను దళారులకు అందజేస్తున్న సొసైటీ సిబ్బంది, ఆ పెద్దసారుపై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కొంతమంది మాటగా ఉంది

# ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు ప్రకాష్ గుప్త కు జయకుమార్ గుప్త శుభాకాంక్షలు

**కూకట్ పల్లి,ఆగస్ట్ 3 (వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఐదవ సారి ఎన్నికైన పార్శి ప్రకాష్ గుప్తకు అవోపా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయకుమార్ గుప్త శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి తెరల శ్రీనివాస్ గువుతా, కన్యకా పరమేశ్వరి మాత ఆలయ అధ్యక్షుడు రమేష్ గుప్త సంఘం సభ్యులు చంద్రశేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## బాబుని మెచ్చుకుంటున్న కాంగ్రెస్ !

ఏపీలో వైసీపీ మాత్రమే టీడీపీ కూటమిని వ్యతిరేకిస్తోంది. మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు కూడా కూటమికి నిర్మాణాత్మకమైన సహకారాన్ని అందిస్తున్నాయి. నాలుగవ సారి సీఎం అయిన చంద్రబాబు చేసుకున్న అదృష్టం ఇది అని అనుకోవచ్చు. దానితో పాటు వైసీపీ పాలనను చూసిన తరువాత బాబు బెటర్ అన్న భావన కూడా కావచ్చు.ఏ మాట ఆ మాట చెప్పుకోవాలీ అంటే సగటు ప్రజానీకంలోనూ గతంలో బాబు పట్ల ఎంతో కొంత వ్యతిరేకత ఉండేది. కానీ అయిదేళ్ల వైసీపీ పాలన చూసిన తరువాత వారికి బాబులో ఉత్తమ పాలకుడు కనిపిస్తున్నారు అని అంటున్నారు. ఆ తేడాను కళ్ళకు కట్టినట్లుగా చూపించిన జగన్ కి నిజంగా బాబు థాంక్స్ చెప్పుకోవాల్సింది అని అంటున్నారు.ఇక వామపక్షాలు కూడా టీడీపీ కూటమి పాలన సవ్యంగా సాగాలనే కోరుకుంటున్నారు. ఉభయ వామ పక్షాలకు చెందిన రాష్ట్ర అధినేతలు బాబుని కలసి వచ్చారు. ఆయన పాలనలో బాగున్నవి చెప్పి మరీ సమస్యల మీద వినతి పత్రాలు ఇచ్చారు.ఇక లేటెస్ట్ గా కాంగ్రెస్ సీనియర్ నేత సీడబ్ల్యూసీ మెంబర్ కూడా అయిన ఎన్ రఘువీరారెడ్డి సైతం బాబు పాలనను మెచ్చుకున్నారు. ఇది నిజంగా గొప్ప విషయమే అని అంటున్నారు. రఘువీరా సీఎం చంద్రబాబు మడకశిర పర్యటన మీద సంచలన వ్యాఖ్యలే చేశారు.చంద్రబాబు సీఎం హోదాలో పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని సైతం ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నిర్వహించారు అని రఘువీరా మెచ్చుకున్నారు అంటే బాబుకు అది మెచ్చుతునకే అని భావించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి బలవంతంగా జనాలను సమీకరించలేదని ఆయన చెప్పారు. స్వచ్ఛందంగా వచ్చిన జనాలతోనే బాబు నేరుగా మాట్లాడటం గొప్ప విషయం అని రఘువీరా అన్నారు.ఇక గడచిన పదేళ్లుగా మడకశిర ప్రజలు అనేక సమస్యల్తో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించేలా ఆ దేవుడు బాబుకు మంచి అవకాశం కల్పించాలని కోరుకుంటున్నట్లుగా రఘువీరా చెప్పారు. మొత్తానికి చూస్తే బాబు కాంగ్రెస్ తీవ్రంగా విభేదించే ఎన్డీయే కూటమిలో ఉన్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి కాంగ్రెస్ కి పడదు.అయినా సరే బాబు పట్ల కాంగ్రెస్ జాతీయ నాయకత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం వరకూ ఎవరూ కూడా ఏమీ అనని వాతావరణం ఉంది. ఏపీ కాంగ్రెస్ నాయకులు అయితే బాబు పట్ల సాఫ్ట్ కార్నర్ తోనే ఉంటున్నారు అని అంటారు. ఏపీసీసీ చీఫ్ షర్మిల సైతం వైసీపీనే విమర్శిస్తూ వస్తున్నారు.ఆమె సంగతి పక్కన పెడితే రఘువీరా కాంగ్రెస్ లో కీలకంగా ఉన్నారు. ఆయన బాబు పాలన బాగుందని మెచ్చుకోవడం అంటే ఒక విధంగా కాంగ్రెస్ ని సైతం మెప్పించిన బాబుకు ఏపీలోనే కాదు జాతీయ స్థాయిలోనూ ఎదురు లేదని అంటున్నారు. వైసీపీ ఇండియా కూటమిలో చేరుతుందని ఈ మధ్యన జరుగుతున్న ప్రచారం నేపధ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్న రఘువీరా ఈ రకమైన స్టేట్మెంట్ ఇవ్వడం అంటే కాంగ్రెస్ ఏపీ విషయంలో ఆప్షన్లు అలా ఉంచుకుందా అన్న చర్చ అయితే సాగుతోంది.

## పేదలందరికీ పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

■ హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ■ ఇంటి పట్టాల పేరుతో స్కాములకు పాల్పడ్డారు ■ నిర్మాణానికిచ్చే సొమ్ములో కూడా జగన్ రెడ్డి కక్కుర్తి చాటుకున్నాడు ■ కేంద్రం ఇచ్చే సొమ్మును తానిస్తున్నట్లు డ్రామాలాడాడు ■ ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం



**మచిలీపట్నం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేని రాష్ట్ర గనులు, భూగర్భ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు మచిలీపట్నంలోని నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం. ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

## 42వ డివిజన్ లో ఘనంగా ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (వార్తా ప్రభ ప్రతినిధి ) :** పార్లమెంటుసభ్యులు కేశినేని శివనాద్ చిన్ని 56వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నందు శనివారం ఘనంగా జరిగాయి. కేశినేని శివనాద్ భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర పాల్గొనీ కేక్ కటింగ్ చేసి స్థానికులకు పంచిపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య, పాల్గొన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో 42వ డివిజన్ కమిటీ సభ్యులు పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు ఇరపాని హనుమంతరావు, మైనారిటీ సెల్ నాయకులు రెహమాన్ భాయ్, ఎన్టీఆర్ జిల్లా మహిళా కార్యదర్శి మువ్వా విజయ, పశ్చిమ నియోజకవర్గం రజక సంఘం కన్వీనర్ నాంపల్లి కోటేశ్వరరావు, డివిజన్ మహిళా నాయకురాలు యడవల్లి సంధ్యారాణి, సీనియర్ నాయకులు ఉంగరాల సత్యనారాయణ, బొరిగొర్ల వెంకట్రావు, బొల్లు అనుదీప్ కందుల సుబ్రమణ్యం,తిరుపతిరావుతోకలరవి,శ్రీమన్నారాయణ, గణేష్, కరుణాకర్ రామినేని శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని

■ పుట్టినరోజు సందర్భంగా పలు దేవాలయాల సందర్శన కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు ■ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ప్రార్ధించిన ఎమ్ పి చిన్ని



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ని ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆ దేవుళ్ళు ను వేడుకొన్నట్టు విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్( చిన్ని) తెలిపారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తన పుట్టినరోజు సందర్భంగా ఇంద్రకీలాద్రి పైన కనకదుర్గ అమ్మవారిని, శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో వినాయక స్వామిని ఆయన సతీమణి జానకి లక్ష్మీ, తల్లి ప్రసూన్నాంబతో కలిసి శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ రెండు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు.ఎంపి కేశినేని శివనాథ్ కు కనకదుర్గమ్మ ఆలయ ఈ.వో కె.ఎస్ రామారావు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం చెప్పగా, మంగళ వాయిద్యాల తోఆలయ ప్రధాన అర్చకులు వేదం మంత్రోచ్చారణ తో ఆహ్వానం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఎంపి కేశినేని శివనాథ్ ను ఆయన సతీమణి జానకీ లక్ష్మీని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా, ఆలయ ఈ.వో కె.ఎస్ రామారావు అమ్మవారి చిత్రపటాన్ని కేశినేని శివనాథ్ దంపతులకు అందజేశారు. అంతకుముందు కెనాల్ రోడ్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలోని వినాయకుడిని ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. ఆ భగవంతుడి దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ అభివృద్ధి పథంలో పయనించే విధంగా ఆశీర్వదించాలని ప్రార్ధించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు.

## విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాద్ (చిన్ని)పుట్టినరోజు సందర్భంగా ,పేదలకు అన్నదానం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు సందర్భంగా చిట్టినగర్ సెంటర్లో శనివారం వందలాది మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. తొలుత చిట్టి నగర్ లోని శ్రీ నగరాల సీతారామ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు ఆర్ మాధవ మీడియాతోమాట్లాడుతూజి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కి ఇటీవల జరిగిన సార్వత్ర ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు విజయవాడ పార్లమెంట్ పరిధిలో మొట్టమొదటిసారిగా అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ఎంతోమంది పేద ప్రజలకు మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నం పెట్టడం జరిగిందనిమెడికల్ క్యాంపులు పెట్టడం పేద ప్రజలకు అండగా నేనున్నానని భరోసా ఇవ్వడం వల్లే అంత భారీ మెజారిటీ వచ్చిందని ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో హాజరైన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి. షేక్.గాలిబ్ షాహిద్, దనేకుల హరికృష్ణ, గూడేల మహేష్, మహిళా నాయకురాలు బొంత సీతమ్మ, దాసరి నాగమణి, కోటేశ్వరమ్మ,తెలుగుదేశం.జనసేన. బిజెపి.నాయకులు.దేవుని హరి, పల్లంకి ఆది, కోటి, దేవర కళ్యాబేవరా రవి, యువరాజ్, పూజల శీను,ఎస్ కే భాష,అప్పన్న, వెంకట్రావు,ప్రభు చరణ్,అబ్రహం, వరికుప్పల హరి,కామందుల సాయి, భోగాల రమేష్. రాజశేఖర్ రెడ్డి. రాజేష్, రాజు,లోకేష్, గడ్డిపాటి కిరణ్ , పైలా కుమార్, పోతిన గణేష్, సాయి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీయూ విభాగం ను మెరుగుపరచాలి- కె వి రామకృష్ణయ్య




**మచిలీపట్నం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శనివారం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రజలతో కలిసిపోయి అన్ని విభాగాల పనితీరును పరిశీలించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామకృష్ణయ్య...ఐసీయూ విభాగంలో ఏసీలు పనిచేయక దుర్గంధం వెదజల్లుతున్న విషయాన్ని స్వయంగా పరిశీలించి అధికారులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పిన సిబ్బంది...వెంటనే ఏసీలను రిపేరు చేయించి రోగులకు అందుబాటులోనికి తీసుకురావాలని, శానిటైజేషన్ విషయంలో అశ్రద్ధ వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.రోగులకు అన్ని సమయాల్లో అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య అధికారులను నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు.

## బాలికలసంరక్షణ కోసమే పోక్సా చట్టం

### –బార్అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ!!!



**మచిలీపట్నం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం 18 ఏళ్ళు లోపు బాలికల పట్ల ఏవిధమైన వేధింపులు కి గురిచేసిన పోక్సా చట్టం క్రిందకఠినజైలుశిక్షలు జరిమానాలు విధించడం జరుగుతుందిఅని లంకిశెట్టి బాలాజీ తెలిపారు..మచిలీపట్నం లో జిల్లాజడ్జి స్థాయి కలిగిన కోర్టు,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో కేసులు విచారణ జరుగుతుందని తెలిపారు. చదువుతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని అందుకు దోహదపడే విద్యకు నిరంతర ప్రోత్సాహం అవసరమని న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నం లేడీ యాంప్తిల్ హైస్కూల్లో శనివారం ఉదయం నలుగురు విద్యార్థులకు సాయన వీర భద్రయ్య–వీరరాఘవమ్మ సేవా సమితి ద్వారా 15,000 రూపాయిలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు,సచాయ్ హెూటల్ యజమాని బండి సత్యనారాయణ ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్య ద్వారా సమాజ ఎదుగుదలకు అవసరమైన ఎన్నో కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు జీవితానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి అవసరమైన ధైర్య సాహసాలు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ విద్యను ప్రోత్సహించాలనే తలంపుతో పేద విద్యార్థులకు నగదు సాయం చేస్తున్న రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీల్ రావు ఎంతో అభినందనీయులన్నారు. తల్లిదండ్రుల పేరు మీద సేవా సమితి ఏర్పాటు చేసి గత కొన్నేళ్లు గా విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించడం హర్షణీయమన్నారు .రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువు సమాజాభివృద్ధికి దోహదం కావాలన్నారు. కృషి పట్టుదలతో విద్యార్థులు తమ భవిష్యత్తుకు బాటలేసుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే విద్యార్థులు తమ చదువుకు దూరం కాకూడదనే కాంక్షతో తాను ఈ ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నామన్నారు . ఇందుకు అమెరికాలో ఉన్న తన కుమార్తె సాయన సంధ్య ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు .సచాయ్ హెూటల్ యజమాని బండి సత్యనారాయణ మాట్లాడుతూ చదువుకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు . కష్టనష్టాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు . చదువుకు ప్రోత్సాహం అందించడమే నిజమైన సేవగా ఆయన అభిలాషించారు.లేడీ యాంప్తిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మెటిల్డా రాణి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు హర్షియా తాతూన్(9 వ తరగతి )నాగదుర్గ (10వ తరగతి)దేవి (9వ తరగతి)తో పాటు మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ (5 వ తరగతి,కేరళా పబ్లిక్ స్కూల్ )కు నగదు బహుమతులు అందించడం పట్ల అభినందనలు తెలిపారు .అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు తన తల్లిదండ్రులు పేరు మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా ఈ తరహా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కె వి కృష్ణారావు , లేడియాంప్తిల్ పాఠశాల తెలుగు టీచర్ ఎం. హైమావతి తదితర టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎమ్ పి కేశినేని చిన్ని పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ నాయకులు, విజయవాడ ఎమ్ పి కేసినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ నిర్వహించారు. 37 డివిజన్ లో డివిజన్ తెదేపా అధ్యక్షులు పిల్లా సుదర్శన్ రావు అధ్యక్షతన కమిటీ సభ్యులతో కలసి రాంగోపాల్ స్ట్రీట్ నందుగల రజక పేట ఎలిమెంటరీ స్కూలు నందు పుస్తకాలు పెన్నులు స్కూలు పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరామ్ వెంకట సుబ్బారావు, అమరా గోపాలకృష్ణ, అల్లాడ మురళి, మెండిజ్యోతి, అడ్డూరి లక్ష్మి ,అడ్డూరి లక్ష్మణ, మెండి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి నగర్ లో పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు

■ నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన రమణ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు సందర్భంగా 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ జరిగింది. శనివారం చిట్టినగర్ సెంటర్లోని రమణ కార్యాలయం వద్ద కేశినేని చిన్ని పేరిట భారీ కేక్ ను ఏర్పాటు చేయగా తెలుగుదేశం యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర కేక్ కట్ చేసి చీరల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ఎంపీ కేసినేని కేశినేని చిన్ని ప్రజా నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే నిరుపేద మహిళలకు పేరాబత్తుల రమణ చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పేరా బత్తుల రమణ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తాను ఎంపీ కాక ముందు నుంచే అనేక ప్రజాహిత కార్యక్రమాలను తమ కేశినేని ఫౌండేషన్ ద్వారా అమలు చేశారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో చిన్ని ముందు ఉంటారని చెప్పారు. నిరుపేదల జీవనోపాధికి అవసరమైన ఆర్థిక హార్దిక సహాయాలను అందజేశారని, అలాగే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా పేదల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఎంపీ కేశినేని చిన్ని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, ఉప్పాడి రాము, కోన నాగు, బి. జోగేష్ ,ఎస్ కె. సుభాని, ముచ్చిపల్లి శ్రీను, పొన్నాడ రాము, నెర్జి రామారావు, నెర్జి పోలయ్య, అడ్డూరి శంకర్, తెలుగుదేశం మహిళా నాయకురాళ్ళు పేరా బత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, బంక సీత, దాసరి నాగమణి ,వీర్ల వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థులు పెట్రోలు పోసిన సంఘటన లో బాధిత బాలునికి దీవెన ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 (వార్తా ప్రభ ప్రతినిధి)**తోటి విద్యార్థులు పెట్రోల్ పోసి నిప్పంటించగా 60 శాతం ఒళ్ళు కాలిపోయి హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న 13 ఏళ్ళ బాబు కిషోర్ తల్లిదండ్రులు పేదవారు సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా ఆర్ధిక చేయూత అందించారు. శనివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసులు తరపున 10000/- రూపాయల ఆర్థిక సహాయంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, మహిళా కానిస్టేబుల్ దివ్య, హాస్పిటల్ కి వెళ్లి వారికి సహాయం అందించడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుని తల్లి కృతజ్ఞతలు తెలిపారు.



## పశ్చిమ లో వాడవాడ లా ఎమ్ పి కేశినేని పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు సంధర్భంగా విజయవాడ పశ్చిమ నియోజవర్గంలో 41, 38 , 39, 45, 47, 56, 48, 52, 53, 55, 44 పలు డివిజన్లలో కేక్ కటింగ్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్ బేగ్ మాట్లాడుతూ...విజయవాడ పార్లమెంట్ సభ్యునిగా ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది ప్రజల హృదయాలు గెలిచారు.పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కాబడిన కొన్ని రోజుల్లోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళు న్నారన్నారు.కేంద్రంలో మంత్రులతో సఖ్యత ఏర్పరచుకొని రాష్ట్ర అభివృద్ధికి, విజయవాడ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ముందున్నారని అన్నారు. మొబైల్ అన్న క్యాంటీన్ల ద్వారా, మెడికల్ క్యాంపుల ద్వారా గాని ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని కొని ఆడారు రాబోయే రోజుల్లో ప్రజల కోసం ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాసేవకుడిగా కొనసాగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండియు ఆపరేటర్లు కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించేలా అన్ని చర్యలు

## జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పౌర సరఫరా శాఖ అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో కలసి జాయింట్ కలెక్టర్ నిధి మీనా శనివారం స్థానిక సింగ్ నగర్ వద్ద మొబైల్ డిస్పెన్సింగ్ వెహికల్ (ఎండియు) ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు నాణ్యమైన నిత్యావసర వస్తువులతో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా ఈ వ్యవస్థను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతీ నెల 17వ తేదీ లోగా ఎండియూ ఆపరేటర్లు వారి పరిధిలో రేషన్ పంపిణీ చేయడం పూర్తికావాలన్నారు . జిల్లాలో 374 ఎండియూ వాహనాల ద్వారా రేషన్ కార్డుదారులకు నిర్దేశించిన గడువులోగా అందచేయాలన్నారు . ఇప్పటికే ఎండియు వాహనాలకు ఆయా కార్డుదారులతో మాప్పింగ్ నిర్వహించటం జరిగిందన్నారు. పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు పంపిణీని పర్యవేక్షించాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంపిణీ పూర్తికావాలని జాయింట్ కలెక్టర్ నిధి మీన స్పష్టం చేసారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరల్లో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందవచ్చు నన్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ. 181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ. 150కే అందుబాటులో ఉంచామని, కిలో బియ్యం (స్టీమ్డ్-బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ. 55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ. 48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి-బీపీటీ/సోనా మసూరి) రూ. 52.40 ఉండగా.. ప్రత్యేక కౌంటర్లలో రూ. 47కే లభిస్తుందని అన్నారు. ప్రజలు ఈ కౌంటర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. ఈ పరిశీలనలో జేసీతో పాటు డీఎస్ఓ యం. మోహన్ బాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కోటేశ్వరరావు ఉన్నారు.

# మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఘనంగా కాకాని వెంకటరత్నం జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు, రైతు బాంధవుడు, ఉక్కు మనిషి దివంగత కాకాని వెంకటరత్నం గారి 124 వ జయంతి వేడుకలు శనివారం మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణంలో గల స్వర్గీయ కాకాని వెంకటరత్నం కాంస్యవిగ్రహానికి పూల మాలలు వేసి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని అంజనేయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాకాని వెంకరత్నం సామాన్య రైతు బిడ్డగా జీవతం ప్రారంభించి వివిధ ఉన్నత స్థాయిలలో అయన తుదిశ్వాస వరకు రైతు సమస్యల పరిష్కారానికి నిర్విరామముగా కృషి చేసిన వ్యక్తి అని, ముఖ్యముగా వివధముఖ్యమంత్రుల క్యాబినెట్ లలో వ్యవసాయ, పశుపోషక, పాలసేకరణ శాఖలకు మంత్రిగా పనిచేసి పాడి పరిశ్రమఅభివృద్ధికి విశేష కృషి చేసారని చలసాని ఆంజనేయులు కొనియాడారు. కృష్ణా మిల్క్ యూనియన్ స్థాపన లో కాకాని చూపిన చొరవ, సల్పిన కృషి మరువలేనిది మరియు వెలకట్టలేనిదని ఈ సందర్భముగా స్మరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి - జిల్లా కలెక్టర్!!





**మచిలీపట్నం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి భూ సమస్యలకు సంబంధించిన అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూములకు నష్టపరిహారం చెల్లింపు, ల్యాండ్ అలినేషన్, 22ఏ భూముల తొలగింపు, గన్నవరం ఎయిర్పోర్ట్, మచిలీపట్నం పోర్టు, భారత సాల్ట్, మల్లవల్లి పారిశ్రామిక వాడల భూసేకరణ, సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ముఖ్యంగా కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివాదాస్పద భూ సమస్యలను పరిష్కరించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. భూములకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో వాస్తవ హక్కుదారులను గుర్తించాలన్నారు. మచిలీపట్నం పోర్టు భూసేకరణకు సంబంధించిన 45 ఎకరాల అసైన్డ్ భూమి కోసం ఎల్ పి షెడ్యూల్డ్ వివరాలతో కూడిన రిప్రజెంటేషన్ సమర్పించాలని, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిబంధనలను పాటించాలని కలెక్టర్ పోర్టు అధికారులకు సూచించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎన్ని లేఔట్లకు భూపరిహారం చెల్లించారు, ఇంకా చెల్లించాల్సినవి, పరిహారం చెల్లింపునకు ఉన్న సమస్యల వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, భూ రికార్డులు సర్వే ఏడి మనీషా త్రిపాఠి, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, మచిలీపట్నం పోర్టు, గన్నవరం ఎయిర్పోర్ట్ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# టికే పాడు అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల ఒకటవ సెక్టార్ పరిధిలోని తూర్పు ఖమ్మంపాడు ప్రధమ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని శనివారం ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు సిడిపిఓ సునీలత ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లులందరూ హాజరు అవడం జరిగింది. తల్లులందరికీ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవపదార్థాలు ఇవ్వకూడదని వారికి తెలియజేయడం జరిగినదని సూపర్వైజర్ పేర్కొన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి సంక్రమించే రొమ్ము కేన్సర్ ను నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ పద్మావతి ఎం.వి రత్నమ్మ ఏఎన్ఎం లు మస్తానమ్మ ఆశా వర్కర్లు పద్మ వరలక్ష్మి పాల్గొన్నారు.

# నిర్మల హృదయ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) బర్త్ డే వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పుట్టిన రోజు వేడుకలు బందర్ రోడ్డులోని నిర్మల హృదయ భవన్ లో శనివారం టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్ హాజరయ్యారు. కేశినేని జానకి లక్ష్మీ, కేశినేని వెంకట్ కేక్ కట్ చేసి వృద్ధులు, వికలాంగులకి పంపిణీ చేశారు. అనంతరం జానకి లక్ష్మీ, కేశినేని వెంకట్ చేతుల మీదుగా వృద్ధులు, వికలాంగులకి దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయటం జరిగింది. . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ బ్యాట్ తో రెండు పళ్ళు ఊడగొట్టిన బుకి!!!

## దాడికి గల కారణం క్రికెట్ బెట్టింగ్!!!



**మచిలీపట్నం ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శనివారం క్రికెట్ బుకి మూకుమ్మడి దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. క్రికెట్ బ్యాట్ తో ముఖం పై దాడి చేసి రెండు పళ్ళు ఊడేటట్టు కొట్టడం తో తీవ్ర గాయాలు అయ్యాయి. దాడికి క్రికెట్ బెట్టింగ్ కారణం అని తెలుస్తోంది. సేకరించిన వివరాలు ప్రకారం లంకి శెట్టి రామచంద్రరావు నిజాంపేటలో నివాసం ఉంటూ క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ ఉంటాడు. నిజాంపేటలోని తన ఇంటి వద్ద గల మెయిన్ బుకి దగ్గర బెట్టింగ్ వేస్తూ ఉంటాడు. ఇటీవల కాలంలో మూడు వేల రూపాయలకు లక్ష రూపాయలు ఇస్తాను ఆశ చూపించిన బుకి దగ్గర రామచంద్రరావు 3000 రూపాయలు బెట్టింగ్ వేశాడు. బెట్టింగ్ లో విజయ సాధించిన రామచంద్రరావు బుకే లక్ష రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నాడు. అప్పుడప్పుడు 2,4 వేల రూపాయలు చొప్పున సర్దుబాటు చేస్తున్న బుకీ రామచంద్ర రావు మొత్తం డబ్బులు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. గత రాత్రి పూటుగా మద్యం సేవించిన రామచంద్ర రావు బెట్టింగ్ లో తను గెలుచుకున్న డబ్బులు అడుగగా డబ్బులు ఇస్తాను అని ఇంటికి పిలిచి క్రికెట్ బ్యాట్ తో విచక్షణ రహితంగా దాడి చేశాడు. క్రికెట్ బ్యాట్ తో ముఖంపై దాడి చేయగా రెండు పళ్ళు ఊడి రక్తస్రావం తో కింద పడిపోయిన రామచంద్ర రావును విచక్షణ రహితంగా పిడిగుద్దులు గుద్దారు బుకి అతను అనుచరులు. 3000 రూపాయలు బెట్టింగ్ కడితే లక్ష రూపాయలు ఇస్తామని ఆశ చూపుతూన్న బుకీలు, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు నగరంలో లక్షల్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై నిఘ లేకపోవడంతో విచ్చలవిడిగా బెట్టింగ్ కి పాల్పడుతున్నారు. బుకి దాడిలో గాయపడిన రామచంద్ర రావుని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్ పెట పోలీసులు

# చిట్టినగర్ సెంటర్లో ఘనంగా ఎమ్ పి కేశినేని పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎమ్ పి కేశినేని పుట్టినరోజు వేడుకలు తెలుగు యువత ఆధ్వర్యంలో చిట్టీనగర్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించగారాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి బేగ్ చేతులమీదుగా కేక్ కటింగ్ చేయించి స్థానిక మట్టా లాజరస్ పాఠశాల నందు గల 100 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బేగ్ మాట్లాడుతూ కేశినేని చిన్ని అత్యంత భారీ మెజారిటీ తో గెలవడమే కాకుండా,గెలుపులో ముందుండడమే కాకుండా ప్రజా సేవలో కూడా ఆయన ముందు న్నారని,ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లతో సేవా రంగంలో మొదటి అడుగు వేసి ప్రజా భీష్టం మేరకు రెండో అడుగు రాజకీయాల్లో వేసి, మొదటి పోటీ లోనే భారీ మెజారిటీ తో గెలిచి నేడు పార్లమెంట్ లో విజయవాడ అభివృద్ధి కొరకు ఆయన అనేక అంశాలు ప్రస్థావించడం, ప్రజల ఆశలు నెరవేర్చే నిజమైన నాయకుడుగా ఆయన వేసే ప్రతి అడుగు చూసి ఓటు వేసిన ప్రతి బెజవాడ పౌరుడు కూడా నా ఓటు వృదా కాలేదని గర్వపడేలా కేశినేని చిన్ని రాజకీయం ఉందన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి పైలా సతీష్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ చరిత్రలోనే 2,83,000 పైచిలుకు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎంపీగా చరిత్ర సృష్టించిన కేశినేని శివనాథ్ చిన్ని పుట్టినరోజు వేడుకలు చిట్టి నగర్ మున్సిపల్ స్కూల్ పిల్లల సమక్షంలో జరపడం మాకు చాలా ఆనందదాయకం అలాగే ఎంపీగా గెలిచిన రెండు నెలల కాలంలోపే విజయవాడ పార్లమెంట్ అభివృద్ధికి కేంద్రం నుండి కోటానుకోట్ల బడ్జెట్ను ప్రాజెక్టులను కేటాయించే విధంగా సమర్థవంతంగా పనిచేస్తున్న కేశినేని చిన్ని కి శ్రీ కనకదుర్గమ్మ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఇలాగే ఎల్లప్పుడూ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం,పాటుపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇంకా అధికార ప్రతినిధి మైలపల్లి రాజు మాట్లాడుతూ ఈ రోజు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్(చిన్ని) జన్మదిన వేడుకలు పిల్లలు సమక్షంలో జరపడం హర్షణీయమన్నారు. అలాగే తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ మాట్లాడుతూ సేవా రంగాన్ని నమ్ముకుని ప్రజలలోకి వచ్చిన కేశినేని చిన్ని రాజకీయ రంగం లో కూడా అగ్ర స్థానం లో రాణించడం నిజంగా చాలా గొప్ప విషయమని,అలాగే ఆయన జన్మదినానికి ముందే ఇంద్ర కీలాద్రి అమ్మవారి ఆలయ అభివృద్ధి కి 100 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం మరియు పార్లమెంట్ లో ప్రస్థావించి బెజవాడ ప్రజలకి బహుమతి ఇచ్చిన చిన్ని ప్రజల మనసులో నిజమైన నాయకుడు గా శాశ్వత ముద్ర వేసుకున్నారన్నారు.. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సారెపల్లి రాధా కృష్ణ, దనేకుల సుబ్బారావు, బెవర సాయిసుధాకర్,ఈది నాగేశ్వరావు,గుంటుపల్లి సుధాకర్,బెవర రవికుమార్,బంక సురేష్, రాంపిళ్ళ సూరిబాబు, పోతిన కొండా, పైలా దుర్గారావు,పూజల శ్రీను, వేల్పుల నరసింహా, తమ్మిన ఆనంద్ కుమార్,మైలపిల్లి అప్పన్న, మరియు తెలుగు దేశం పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్ని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దోమల నియంత్రణకు పటిష్టమైన చర్యలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దోమ కాటు వల్ల కలుగు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలను అరికట్టేందుకు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, శనివారం సాయంత్రం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్లో ప్రజా ఆరోగ్య విభాగం పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రజలను జ్వరాల బారిన పడకుండా ఆటో ఫకింగ్ మరియు హ్యాండ్ ఫాగింగ్ చేశారు. కేదారేశ్వరపేట, ఫైజర్ పేట, ఆంజనేయ వాగు, వాంబే కాలనీ (ఏ,బి,హెచ్ బ్లాకులు), రాజీవ్ నగర్, ద్వారక నగర్,నల్లగేట్ సెంటర్, శివశంకర పురం, హరినాధపురం, చౌదరి పేట, భ్రమరాంబపురం, గాయత్రి నగర్, పటమట, ఫన్ టైమ్స్ క్లబ్ రోడ్, కోనేరు వారి స్ట్రీట్, జెడి నగర్,లక్ష్మీపతి కాలనీ, అయ్యప్ప నగర్, సిరీస్ రోడ్, ధనికుల వారి వీధి, కరివేపాకు స్ట్రీట్, బావాజీపేట శ్రీనగర్ కాలనీ, సత్యనారాయణపురం,బ్రాహ్మణ స్ట్రీట్,ఆర్ఆర్ అప్పారావు స్ట్రీట్, తారాపేట, బి ఆర్ పి క్రాస్ రోడ్, నందు ఆటో ఫాగింగ్ మరియు ఇతర ప్రాంతాలలో హ్యాండ్ ఫాగింగ్ చేసి దోమలను నియంత్రించారు. ఒకవైపు దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలకు కూడా అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడేగా మార్చేందుకు విజయవాడ నగర పరిధిలో ఉన్న 64 డివిజన్లో కూడా హెల్త్ సెక్రటరీలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి, ఇంటి పరిసరాల్లో వాళ్ళకి తెలియకుండానే ఉన్న నీటి నిల్వలను చూపించి దోమల లార్వకు ఆస్కారం ఉండే అవకాశాలు ఉంటాయని ప్రజల్లో అవగాహన కల్పించి, నీటి నిలువలను పారవేసి, ఇటువంటి కార్యక్రమాలను ప్రతి శుక్రవారం ఎవరింట్లో వాళ్ళు చేసుకుంటే, దోమలను నియంత్రించవచ్చని తద్వారా దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి జ్వరాలు నుండి ప్రజలు కాపాడుకోవచ్చని తెలుపుతున్నారు.

# కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

■ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్



**చేజర్ల ఆగష్టు 03 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తాళ్ల శ్రీనివాసులు ఇటీవల తాటి చెట్టు గీసి వస్తు ప్రమాదవశాత్తు లారీ కిందపడి మరణించారు. ఆ గీత కార్మికుని కుటుంబాన్ని నెల్లూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ శనివారం పరామర్శించారు. 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేసి అన్నివేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు కోసూరి వెంకటసుబ్బయ్య (70) అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయనకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ మాట్లాడుతూ కోసూరు గోవిందయ్య గౌడ్ గౌడ సంఘం వ్యవస్థాపకులని ఆయన చేసిన కృషి వల్ల ఎందరో విద్యార్థులు గీత కార్మికులుగా మారకుండా విద్యావంతులుగా మారారని ఆయన చూపిన మార్గంలోనే తాము నడుస్తున్నమని కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని 11-08-2024 న నెల్లూరులోని టౌన్ హాలులో గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు అభినందన సభ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని ప్రతి ఒక్క గౌడ్ సోదరులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ తాళ్ల రాజా గౌడ్ జిల్లా గౌడ సంఘ ఉపాధ్యక్షులు నాసిన పెంచలయ్య గౌడ్ కోసూరి చిన్న గోవిందు గౌడ్ వెంపులూరు వెంకటేశ్వర్లు గౌడ్ అన్నం సుబ్బారావు గౌడ్ గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ దద్దోలు శ్రీరాములు గౌడ్ తాళ్ల రామకృష్ణ గౌడ్ కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నమ్మి భాను , మక్కెన భాస్కర్,ల ఆధ్వర్యంలో ఘనంగా కేశినేని శివనాద్ చిన్నిగారి పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) పుట్టినరోజు సందర్భంగా స్థానిక 47వ డివిజన్ లో టిడిపి నియోజకవర్గం,బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ఎమ్ ఎస్ బెగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మెదుగా కేక్ కటింగ్ చేసి స్థానికులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, నియోజవర్గం సీనియర్ నాయకులు ధారా సైదులు గారు, కంబాల దుర్గారావు, కిలాడి కామేష్, ఎస్కే భాషా భాయ్, చిలకపల్లి దుర్గారావు, ఎస్ కే జిలాని, కానుళ్ళ చంద్రశేఖర్, దారా దేవానంద్ ,బాలరాజు హరి వర్మ, కొరగంజు ఉగాది, చిలక రాంబాబు, సయ్యద్ అహ్మద్, ఇరుగు రత్న శేఖర్, పైలా వెంకటేష్, మరిపిళ్ళ దుర్గారావు, మరి పిళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు,

# కాకమ్మ సూక్తులు




చేత పట్టుకో! పొత్తము
మార్చుకో! నీ చిత్తము
బహు గొప్పది సత్యము
అనుసరించు అనునిత్యము
తలపెట్టుము శుభ కార్యము
సత్క్రియలే అనివార్యము
అతిముఖ్యము మనోధైర్యము
హానికరము శత్రుత్వము
మనసులోని మాలిన్యము
చేసుకొనుము పరిశుభ్రము
లోకమే నటనాలయము
ఉండాలోయ్! అప్రమత్తము
పండాలోయ్!సద్భావము
వచ్చునోయ్! సత్ఫలితము
పెద్దలంటే గౌరవము
ఉంటే ఆశీర్వాదము

-గద్వాల సోమన్న
9966414580

# అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ కి కొత్త కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అబ్దుల్ కలామ్ వాకర్స్ అసోసియేషన్ కేఎల్ రావు పార్క్ నందు జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా నూతనంగా కొత్త కమిటీని సమావేశంలో భాగంగా అధ్యక్షునిగా



బలివాడ శివకుమార్ పట్నాయక్, కార్య దర్శిగా జగ్గ పిల్ల శ్రీనివాసరావు, కోశాధికారిగా బీరం శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా పోతిన రమేష్ ,జంగాల సురేష్ సహాయ కార్యదర్శులుగా అడ్డూరి పాపారావు, జ్ఞానదేవ్ గౌరవ అధ్యక్షులుగా గుగ్గిలం విజయకుమార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గానికి క్లబ్ సభ్యులందరూ అభినందన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అసోసియేషన్ లో కేఎల్ రావు పార్కు నందు మనం ఇండోర్ షెడ్యూల్ కోట్లను ఏర్పాటు చేయడం వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసం మనం కృషి చేసిన ఫలితం దక్కడం అలాగే నూతన బాత్రూములను ప్రత్యేక జిమ్మును వీటన్నిటినీ మనం అసోసియేషన్ ద్వారా ఒక ఐక్యతతో ఇవి అన్ని సాధించుకోగలిగామని గుర్తు చేశారు. అలాగే అసోసియేషన్లో సభ్యులందరం కలిసి మనకు త్వరలోనే ఓపెన్ అవబోతున్న ఇండోర్ షటిల్ కోర్ట్ వాకింగ్ ట్రాక్లను ఆ యొక్క ఏర్పాట్లను ఘనంగా పూర్తి చేసుకొని మనకు సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేసే ప్రోగ్రాం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లో ఉన్న మీడియా మిత్రులు కూడా వాకింగ్ మెంబర్స్ అవడం వారు కూడా మన అసోసియేషన్ కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారని కోరుకుంటూ రాబోయే కాలంలో అసోసియేషన్ మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 03 (వార్తా ప్రభ ప్రతినిధి): –**నిమ్రా ఫార్మసీ కళాశాలలో సైబర్ క్రైమ్ లో జరిగే మోసాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏఎస్ఐ ఎం శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. సైబర్ కేటుగాళ్లు మనకి ఫోన్ చేసి మాయమాటల్లో పెట్టి ఓటీపీ ద్వారా మన అకౌంట్లో డబ్బులు అన్ని కాజేస్తారని,లేదా నగ్నంగా వీడియో కాల్ చేసి మాయ మాటలు చెప్పి ఆన్లైన్ లింకులు పంపించి బ్లాక్ మెయిల్ చేస్తారని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా పడాలని విద్యార్థులకు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్, వైస్ ప్రిన్సిపల్ వెంకట సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# "సీఎం దిష్టిబొమ్మ దహనం"



**అడ్డగూడూర్ :ఆగస్ట్ 3 (వార్త ప్రభ** )మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందిఉద్యోగ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచిన "సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో దగ్దం చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మట్లాడుతూ ఎన్నికలల్లో గెలవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను రెచ్చ గొట్టి , లైబ్రరీల వెంట తిరిగి ఉద్యోగ క్యాలెండర్ వేస్తామని చెప్పి నిన్న అసెంబ్లీలో జాబ్ లు ,లేని జాబ్ క్యాలెండర్ ప్రకటన చెయ్యడం జరిగింది. కనిసం ఒక ఉద్యోగంలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయని చెప్పకుండా నోటిఫికేషన్లకు తేదీలు ప్రకటించకుండా అర్హత టెట్ పరీక్షలను కూడా ఉద్యోగ క్యాలెండర్ లో ప్రకటించడం వారి అవివేకనికి నిదర్శనం.యుపిఎస్సి తరహాలో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగ క్యాలెండర్ కు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి ఏలాంటివి లేకుండా కేవలం నిరుద్యోగులను మభ్యపెట్టి మోసం చేసిన రేవంత్ రెడ్డిఈ కార్యక్రమంలో దిష్టి బొమ్మ దగ్దం చెయ్యడం జరిగింది కార్యక్రమములోబిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బాలెంల బాబు మహజన్ , గూడెపు పరమేష్ , బిఆర్ఎస్వి నియోజకవర్గ కార్యదర్శి బాలెంల అరవింద్ ,బిఆర్ఎస్వై పట్టణ అధ్యక్షులు గూడెపు నరేష్ , గూడెపు పరమేష్ , బాలెంల పరశు రాములు , తాళ్లపెల్లి కృష్ణ , నిమ్మల వెంకన్న , కుతాటి గణేష్ పాక మల్లయ్య,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు

## 13 లీటర్ల గుడుంబా 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం-ఎస్సై పిల్లల రాజు



**దంతాలపల్లి ఆగస్టు 3 (వార్తా ప్రభ)** స్థానిక మండలం తూర్పు తండా గ్రామ పంచాయతీ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దంతాలపల్లి మండలం తూర్పు తండా గ్రామంలో అక్రమ గుడుంబాను తయారు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు తూర్పు తాండ గ్రామంలో తనిఖీలు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన గుగులోత్ లచ్చి రామ్ గుగులోత్ నవీన్ అను ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వీరి నుండి 13 లీటర్ల గుడుంబాను 400 లీటర్ల బెల్లం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి వీరిపై పై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, అక్రమ గుడుంబా తయారీ చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా ఇలాంటి అక్రమ దందాలకు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని గ్రామీణులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చారిత్రాత్మక విజయం

- అనేక ఉద్యమాలు చేసిన మందకృష్ణ మాదిగకు మరియు పోరాట యోదులకు అభినందనలు
- శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ):**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని దళిత సోదరులు శనివారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి దళిత సోదరులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు ను స్వాగతిస్తున్నాం అని,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించినటువంటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. 50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించింది అని.ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించింది.ఎన్నో త్యాగాలకు దక్కింది.దశాబ్దాల కల నెరవేరింది.దళితులందరకీ ఇది పండుగ రోజు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.దశాబ్దాలుగా వెనుకబడ్డ ఎన్నో పేద కులాలకు ఈ చరిత్రాత్మక తీర్పు వల్ల న్యాయం జరుగుతుందని మనం ప్రతి ఒక్కరం ఆశిద్దాం,తెలుగు రాష్ట్రాల్లో ఈ విషయాన్ని తెర మీదికి తీసుకొచ్చి మూడు దశాబ్దాల పోరాటాన్ని నిర్మించిన మంద కృష్ణ మాదిగ కి,మిగతా ఉద్యమకారులందరికీ,ఈ అంశాన్ని సమర్థించిన అన్ని రాజకీయ పార్టీలకు నా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నా అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ,కాశినాథ్ యాదవ్,వినోద్,మల్లేష్, రాజేందర్,శ్రీనివాస్,వేణు గోపాల్ రెడ్డి,రాజేష్, పింటు,శ్రీను,సంతోష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు

# 39 వ డివిజన్ లో ఘనంగా ఎంపీ కేశినేని శివనాధ్ (చిన్ని) జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కుమ్మరిపాలెం సెంటర్ లో డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కె శివ శర్మ అధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ పాల్గొని కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సారేపల్లి రాధాక్రిష్ణ, బెవర సుధాకర్, 39 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి సాంబశివయ్య, క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, నక్కా కృష్ణా, నూకల రాజా ఏలూరు వెంకన్న, రేంటపల్లి రవి, రుద్రారపు లీలా నాగరాజు, నెల్లూరు నాని, అల్లం ప్రసాద్, రుద్రారపు ప్రసాద్,చారుగుండ్ల రేవంత్,మండవిల్లి నరేంద్ర, తూములూరు రాంబాబు, నక్కా వెంకట్రామయ్య, పటాపంచల వినోద్, డివిజన్ ఆర్యవైశ్య పెద్దలు విన్సంశెట్టి సుధాకర్,జులూరు నాగభూషణం,వేలమూరి అయ్యప్ప,డివిజన్ బీజేపీ నాయకులు గన్నవరపు శ్రీనివాస్, 38 వ డివిజన్ నాయకులు సురభి బాలు, చింతపల్లి సత్యం, దొడ్డి సుబ్రహ్మణ్యం,సత్తిబాబు, గుంటుపల్లి చెంచయ్య, 41 డివిజన్ నాయకులు షేక్ సుభాని,మైనారిటీ సెల్ నాయకులు షేక్ అబ్దుల్ సత్తార్, షేక్ యూసుబ్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం కు చర్యలు

- పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్ని అన్నారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి,డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం,మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించామని,ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ప్రాంతం లో వరుస చోరీలు



**జగ్గయ్యపేట ఆగస్టు 3(వార్తప్రభ)** జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో రెండు చోరీలు జరిగాయి. పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల క్రిస్టియన్ పేట తంగిరాల రమణ ఇంటిలో అర్ధరాత్రి చోరీకి పాల్పడిన దుండగులు.లోపలికి చొరబడి నిద్రిస్తున్న మహిళలను చిన్నపిల్లలను చూసి టీవీ ఉన్న బ్యాగును పట్టుకొని పరారైన దండుగుడు .బ్యాగులు లో ఉన్న గ్యాస్ బుక్కు పట్టీలు 9500 రూపాయలు ఉండడంతో లబోదిబో మన్న మహిళలు.మరియు తిరుమలగిరి రోడ్ లో వ్యవసాయ పనులకు వెళుతున్న మహిళను అడ్డగించి బంగారపు నానుతాడుతో పరారైన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు.అనుమంచిపల్లి గ్రామానికి చెందిన సుంకర సుభద్ర మరో ఐదుగురితో కలిసి తిరుమలిగిరి రోడ్డు లో ఉన్న వ్యవసాయ భూమిలో కలుపు మొక్కలు తీసేందుకు ఆటో దిగి వెళుతుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను తోసి నాంతాడుతో పరారుఅయ్యారు. చిలకల్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు సుభద్ర.

# గర్భిణీ స్త్రీలకు తల్లిపాలపై అవగాహన సదస్సు




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 03(వార్తా ప్రభ ప్రతినిధి)**: – ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిమ్రా మెడికల్ కళాశాలలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షర్వీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వలన్న పిల్లల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, దానివల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు రావని, పిల్లలు ఎదుగుదల చురుకుగా ఉంటుందని తల్లికి కూడా శ్రేయస్కారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్రా వైద్యశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి వినయ్ బాబు, పిల్లల డాక్టర్ రెహమాన్, మెడికల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని రంగాలలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

- కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 3 (వార్తాప్రభ):**కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్ శనివారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను మరియు చేపట్టాల్సిన పనులపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు,విష్ణు,బాలకృష్ణ,శ్రీనివాస్ గౌడ్,పృథ్వి,విజయ్ కుమార్,రవి చందర్,కృష్ణ రెడ్డి,సతీష్,రమణారెడ్డి,రంగారావు,మున్న,మోహన్,సుమన్,నియోజకవర్గ యువ యల ఉదయ్ కిరణ్,వెంకటేష్ యాదవ్,సాయి యాదవ్,షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు..

# ప్రమాదంలో మృతిచెందిన బాయన లావణ్య కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంఘం నాయకులు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాయన లావణ్య కుటుంబ సభ్యులను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఇన్చార్జి వై .నూకాలమ్మ ,సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు, విజయవాడ నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు పరామర్శించారు. శనివారం చిట్టినగర్ లోని బాయన లావణ్య ఇంటికి వెళ్లిన బీసీ సంఘం నాయకులు ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీ ఢీకొని ఆకస్మిక మృతి చెందిన లావణ్య కుటుంబానికి న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలను తమ సంఘం తరఫున అందజేస్తామని చెప్పారు. లావణ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇక నుండి పశ్చిమ లో ప్రజారోగ్యానికి పెద్దపీట



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు హెచ్ బి కాలనీ,చిట్టినగర్, ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్ నిల్వ లు, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణుల వివరాల నమోదు, ఓపీ తదితర విషయాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. పశ్చిమ లోని ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవటంతో పాటు సిబ్బంది కూడా తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. వైద్యసిబ్బంది దీర్ఘకాలిక పేషంట్లకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలని, సిబ్బంది తీసుకొవాల్సిన పలు విషయాలపై సూచనలు సలహాలు చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తామన్నారు. నియోజవర్గ ప్రజలందరూ హెల్త్ క్యాంపులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె నిరుపమ, డాక్టర్ ఎన్ రాజా, హెల్త్ సూపర్ వైజర్ అపరంజమ్మ, స్టాఫ్ నర్స్ చంద్రమతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని కలిసిన మిలిటరీ జవాన్లు

**జగ్గయ్యపేట ఆగస్టు 3 (వార్తప్రభ)**పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం



రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో పారా మిలటరీ ఫోర్స్ కి సంబంధించిన జవాన్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తాతయ్య కి విన్నవించుకున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తాతయ్య వారికి హామీ ఇచ్చారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : ఎంపీ బాలశౌరీ..

● ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. కూటమి పార్టీల నాయకులు

● గుడివాడ అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి గుడివాడ వచ్చిన ఎంపీ వల్లభనేని బాలశౌరీకు.. ప్రజా వేదిక టిడిపి కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ బాలశౌరీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరీ, ఎమ్మెల్యే రాము లను సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్.. సర్పంచ్ లు శాలువాలు వేసి, నోట్ పుస్తకాలను అందజేస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. మంచి వ్యక్తి సమర్ధవంతుడైన బాలశౌరీ మనకు ఎంపీగా ఉండటం సంతోషకరమన్నారు. గుడివాడ లో ఇప్పటివరకు జరిగిన కొద్దిపాటి అభివృద్ధి ఎంపీ బాలశౌరీ కృషి ఫలితమేనని రాము అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన సహకారంతో కేంద్ర నిధులతో గుడివాడలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా గుడివాడ బైపాస్ రోడ్డు సమస్యను పరిష్కరించి ప్రజల కష్టాలను తీర్చాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఎంపీ వల్లభనేని బాలశౌరీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనసేనా టిడిపి కలిసి బిజెపితో చేసిన ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తెలుగుదేశం.. జనసేనా కాంబినేషన్ బ్రహ్మాండమన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా విజయం మనదే అనేలా పనిచెయ్యాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా పనిచేస్తామని ఎంపీ బాలశౌరీ అన్నారు. ఈ సమావేశానికి గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షత వహించారు.. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటీ సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి యస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జిల్లా నాయకులు పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి -జనసేన -బిజెపి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో కూటమి పార్టీగా శ్రేణులు సమావేశంలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులు వృధా కాకుండ.. గుడివాడ అభివృద్ధి కై వినియోగిస్తాం : ఎం.పీ బాలశౌరీ..

● ప్రజా సమస్యలు.. గుడివాడ అభివృద్ధి కై అధికార యంత్రాంగం తో ఎం.పీ బాలశౌరీ, ఎమ్మెల్యే రాముల రివ్యూ సమావేశం..





**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఎంపీ వల్లభనేని బాలశౌరీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులు శాఖల వారీగా సమస్యలను వివరించగా.. సమస్యలను నివేదికల రూపంలో అందిస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరీ, ఎమ్మెల్యే రాము అధికారులతో అన్నారు. టిడ్కో కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో ఎంపీ బాలశౌరీ, ఎమ్మెల్యే రాము మాట్లాడారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ గుడివాడలో సమస్యలు తెలుసుకునేందుకు నేడు రివ్యూ సమావేశం నిర్వహించామన్నారు. త్రాగునీరు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారంతో పాటుగా, వెస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణపై అధికారులతో మాట్లాడామన్నారు. ప్రధానంగా టిడ్కో కాలనీలో ప్రజల త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై.. ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎంపీ తెలియజేశారు. కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా.. రాష్ట్ర వాటా చెల్లించి కేంద్ర ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా అమృత్ ఫేజ్ 2, అర్బన్ డెవలప్మెంట్ నిధులు వృధా అవ్వకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ప్రాధాన్యత దృష్ట్యా ఒకదాని తర్వాత ఒకటిగా సమస్యలను పరిష్కరించి, అన్ని వసతులతో కూడిన గుడివాడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. బాలశౌరీ లాంటి సమర్ధుడైన నాయకుడితో కలిసి పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని, ఆయన సహకారంతో గుడివాడను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. ముఖ్యంగా బైపాస్ రోడ్డుతో పాటుగా, బస్టాండ్ సెంటర్ నుండి నాగవరప్పాడు వరకు గుడివాడ ప్రధాన రహదారి అభివృద్ధికి భరోసా ఇచ్చిన ఎంపీ బాలశౌరీకి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. మున్సిపల్ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు, జనసేన మచిలీపట్నం ఇంచార్జ్ ఆర్.కే. అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మున్సిపల్, రెవెన్యూ, నేషనల్ హైవే, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, టిడ్కో, డ్రైనేజీ, రవాణా, పబ్లిక్ హెల్త్, పోలీస్ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎం.పీ బాలశౌరీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము'లు



**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** స్థానిక పామర్రు రోడ్డులో జరుగుతున్న రైల్వే గేట్లపై ఫ్లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎంపీ వల్లభనేని బాలశౌరీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికార యంత్రాంగం తో కలిసి శనివారం పరిశీలించారు. సందర్భంగా ప్లే ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని నేషనల్ హైవే డి.ఈ సత్యనారాయణ.. ఎంపీ బాలశౌరీ, ఎమ్మెల్యే రాము లకు వివరించారు. ఈ సందర్భంగా మంద కొడిగా నిర్మాణ పనులు జరగడానికి కారణమేంటని కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించారు. నిర్మాణ పనుల ఆలస్యం కారణంగా వాహనదారులు ట్రాఫిక్ తో, ప్రజలు విద్యుత్, త్రాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే రాము మండిపడ్డారు.. మార్చి నేలాఖరు లోపు నిర్మాణ పనులు తుది దశకు వస్తాయని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీకు చెప్పారు. ఫ్లే ఓవర్ నిర్మాణానికి ఉన్న స్థల సేకరణ మరియు ఇతర కొద్దిపాటి సమస్యలను పరిష్కరించి.. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాల మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, మున్సిపల్, రెవెన్యూ, మరియు నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎస్.పి. రావు కు ఘనసత్కారం



**గుంటూరు,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎస్.పి రావు పదవీ విరమణ సందర్భంగా గుంటూరు రీజియన్, గుంటూరు -1,గుంటూరు -2డిపో కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని రీజనల్ అధ్యక్షులు వైవి రావు ప్రారంభించగా, రాష్ట్ర కార్యదర్శి కె వి ఎస్ నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈడి ఆదం సాహెబ్ విశిష్ట అతిథిగా గుంటూరు రీజనల్ మేనేజర్ రవికాంత్, గుంటూరు సిఎస్ఐ శ్యాం బాబు, గుంటూరు టు డిపో మేనేజర్ అబ్దుల్ సలాం, గుంటూరు బస్టాండ్ ఏటీఎం సత్యనారాయణ, బ్రేక్ ఇన్స్పెక్టర్ అమృత వారితోపాటు అధికారులు సూపర్వైజర్లు అన్ని అసోసియేషన్ల నాయకులు ఉద్యోగులు గ్యారేజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు కప్పి బొకేలు ఇచ్చి మెమొంటోలు సమర్పించి సన్మానం చేసినారు. అనంతరం ఎన్.టి.ఆర్. బస్టాండ్ నందు పనిచేసే పారిశుధ్య కార్మికులకు అధికారుల మరియు డి.ఎస్.పి. రావు దంపతుల చేతులమీదుగా చీరలు పంపిణీ చేసినారు. అందరికి స్వీట్స్ పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రావు కుటుంబ సభ్యులు మిత్రులతో పాటు రాష్ట్ర నాయకులు ఎమ్మెస్ బాబు గుంటూరు -1డిపో అధ్యక్షులు రమేష్, గుంటూరు -2 కార్యదర్శి కె ఎస్ రెడ్డి , అసోసియేషన్ నాయకులు లక్ష్మయ్య కె ఎస్ రెడ్డి, వడ్డమాను రెడ్డి చిన్న సుభాని, సుబ్బారావు పీవీ కృష్ణ, పిడిఎస్ బాబు,జోన్స్ మొదలైన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా కమిటీ తరఫున నిర్వాహకులు ధన్యవాదాలు తెలియ చేశారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి..

● ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీనారాయణ



**గుడివాడ (పెదపారుపూడి),ఆగష్టు 3 (వార్తాప్రభ) :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి. లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ (బాలుర) హాస్టల్లో శుక్రవారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1930 సంవత్సరంలో హాస్టళ్లు ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు సంఘ సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం హాస్టల్లోని గదుల్లో ఉన్న వసతులు, మరుగుదొడ్లు, రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌బాబు, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఠా కార్మికులపై ప్రభుత్వ అధికారులు వత్తిడిని అరికట్టాలి -సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య




**గుడివాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** ముఠా కార్మికులపై ప్రభుత్వ అధికారుల ఒత్తిడి విరమించుకోవాలి సిపిఐ జిల్లా కార్యదర్శి టి. తాతయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్ లోని సిపిఐ కార్యాలయంలో కృష్ణాజిల్లా ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా ఏఐటియుసి జిల్లా కన్వీనర్, జిల్లా ఏఐటియుసి కార్యదర్శి టి. తాతయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మికుల పోరాటాలకు పుట్టినిల్లు అయిన గుడివాడలో కృష్ణాజిల్లా ఏఐటియుసి మహాసభలను అక్టోబర్ నెలలో నిర్వహించడం జరుతుతుందన్నారు. ఈ మహాసభలకు కృష్ణాజిల్లా నలుమూలల నుండి వందలాదిమంది కార్మికులు తరలిరావాలన్నారు. నేడు ప్రభుత్వ రంగంలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ కార్మికులను బేషరతుగా పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అసంఘటిత రంగంలో పనిచేయుచున్న ముఠా కార్మికులకు నెలకు రూ.5000 రూపాయలు పెన్షన్ ప్రత్యేకంగా ఇవ్వాలని, ముఠా కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌లను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ముఠా కార్మికులను ప్రభుత్వ అధికారులు పని వత్తిడిని పెంచుతున్నారన్నారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా ఏఐటియుసి నాయకులు లింగం ఫిలిప్స్, మచిలీపట్నం ఏఐటియుసి కార్యదర్శి ఓ.ఎల్ రావు, కృష్ణా జిల్లా ముఠా (హమాలీ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ఉమామహేశ్వరరావు, దుంపల వెంకటనరసింహారావు, కె.సురేష్ గుడివాడ ఏఐటియుసి అధ్యక్షా, కార్యదర్శులు జి.శేషు, చింతలూరి సత్యనారాయణ, సభ్యులు రంగారావు, శ్రీను, నరసింహారావు, నాగవేణు తదితరులు పాల్గొన్నారు.

# 2019 నుంచి 2024 వరకు కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై శాఖల వారి విచారణ జరిపించాలి - ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** వైకాపా పాలనలో 2019 నుండి 2024 వరకు జరిగిన నగరపాలక సంస్థ నిధుల దుర్వినియోగంపై శాఖల వారీగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వినతిపత్రం సమర్పించారు. గత ఐదేళ్ల అవినీతి వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సుమారుగా 600 కోట్ల రూపాయలు పైనే నగరపాలక సంస్థకు చెందిన ప్రజల సొమ్మును దోచుకున్నాడని వనమాడి చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వనమాడి జిల్లా కలెక్టర్ షాన్మోహన్కు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వనమాడి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. స్మార్ట్ సిటీలో వేసిన రోడ్లకు ద్వారంపూడి తన అనుచరుల ద్వారా కార్పొరేషన్లో వేసిన పనులకు దొంగ బిల్లులు సృష్టించి వాటిని దోచేశాడన్నారు. కాకినాడ ప్రజల కష్టాన్ని దోచుకున్న ద్వారంపూడికి ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పారన్నారు. శాఖల వారీగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారి నియమించి విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో తాను ద్వారంపూడి అవినీతిపై ఆరోపణలు చేశానని వాటిని ఆధారాలతో కలెక్టర్కు వినతి పత్రాన్ని ఇచ్చినట్లు వనమాడి చెప్పారు. ద్వారంపూడి అవినీతిపై విడతల వారీగా బయటకు తెలియజేస్తామని వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల సమాన భాగస్వామ్యంతో ఏ రంగం అయినా అభివృద్ధి సాధిస్తుంది



**హైదరాబాద్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రఖ్యాత సంస్థ సరసిజ థియేటర్ ఫర్ విమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి నిర్వహణలో 'రంగస్థల మీద స్త్రీల పాత్ర' అనే అంశం పైనా చర్చా గోష్టి కార్యక్రమం పలు విలువైన అంశాలపైన గొప్పగా మంచి స్నేహపూర్వ వాతావరణంలో జరిగింది. రవీంద్రభారతి సమావేశ మందిరంలో ప్రముఖ నటుడు, దర్శకుడు, నటుడు బి. ఎం. రెడ్డి, ప్రముఖ రంగస్థల నటి కళ్యాణి, నిషుంబిత స్కూల్ ఆఫ్ డ్రామా డైరెక్టర్ హెూలగుండి రాంమోహన్, నటుడు అశోక్ రావు లు అతిథులుగా హాజరై, నాటక రంగం ప్రస్తుత పరిస్థితి పైన నాటికీ, నేటికీ రంగస్థల నాటకాల్లో స్త్రీల ముందుంజ అలాగే దర్శకత్వం లో మహిళల రాణింపు విషయాలపై చక్కని, విలువైన ప్రసంగాలు చేసారు. ఏ రంగం లో అయినా సమస్యలు ఉంటాయని, వాటిని అధిగమించి విజయం సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తే ఏ రంగం అయినా స్త్రీల సమాన భాగస్వామ్యంతో అభివృద్ధి సాధిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ చర్చలో రచయిత్రులు సర్వమంగళ గౌరీ, శైలజా మిత్ర, ఈరంకి ప్రమీలారాణి, పి.వి.ఎస్. కృష్ణకుమారి, సమ్మెట విజయ, శ్రీ హవిష లు పాల్గొని తమ విలువైన అభిప్రాయాలు, సూచనలు తెలియజేసారు. ఈ సభ నిర్వహణ సరసిజ అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి చెయ్యగా, కార్యక్రమానికి కార్యదర్శి సరస్వతి కరవది అతిథులకు స్వాగతం పలికారు.

# రంగన్నగూడెం లో ఆర్.డి.ఏస్.ఏస విద్యుత్ ఆధునీకరణ పనులకు శ్రీకారము

● భూమి పూజలో పాల్గొన్న గ్రామప్రజా ప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వము గ్రామాల్లో చేపట్టిన ఆర్.డి.ఏస్.ఏస పదకం ద్వారా త్రీ ఫేస్ కనక్షన్లు, 24 గంటలు విద్యాత్ ఇచ్చే విధానము విద్యుత్ వినియోగ దారులకు ఎంతో ఉపయోగకరమని గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు,గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమము నిర్వహించి ఆర్.డి.ఎస్.ఏస విద్యుత్ ఆధునీకరణ పనులలో భాగంగా మొదటి విద్యుత్ స్తంభము నిలబెట్టి పనులను ప్రారంభించారు. ఈసందర్భముగా గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఆర్.డి.ఎస్.ఏస పథకము ద్వారా గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో హనుమాన్ జంక్షన్ సబ్ డివిజన్ పరిధిలో వీరవల్లి, ఉంగుటూరు,తేలప్రోలు, హనుమాన్ జంక్షన్ సెక్షన్ల పరిధిలో రూ.67 కోట్లు కేంద్ర నిధులు ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల అయ్యాయని ఈ పథకము ద్వారా గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ ఫీడర్ల నుంచి విడగొట్టి కొత్తగా త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్లు గృహ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుని వచ్చి 24 గంటలు విద్యుత్,గృహ వినియోగదారులకు ఇవ్వటము ఎంతో హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యుత్ వినియోగదారులు జాలిపర్తి సీతారామయ్య, మెవ్వా వెంకటేశ్వర చౌదరి,కసుకుర్తి అర్జునరావు, మెవ్వా తాతారావు కసుకుర్తి రామాంజనేయ చౌదరి, లైన్ ఇన్స్పెక్టర్ బి.బాలాజీ,లైన్ మెన్ తోట నాగరాజు, కకాంట్రాక్టర్ ప్రతినిధి వి.ఎస్.ఎస్.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు భోజనం, పండ్లు అందజేత



**కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** అసోసియేషన్ ఆఫ్ అలియాన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 'స్వామి వివేకానంద సిటీ కాకినాడ', ప్రెసిడెంట్ నమ్మి .రాజేష్(మున్న) అధ్యక్షతన,"ఆదర్శ వయోవృద్ధుల సంక్షేమ సంఘం వృద్దుల అనాధాశ్రమంలో" టి.శేషారత్నం అనారోగ్యం కారణం వల్ల వారు ఆరోగ్యంగా కోలుకోవాలని,వృద్దులకు భోజనం ,బ్రెడ్ ,ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు.టీం సభ్యులు ,క్లబ్ సెక్రటరీ వై.అచ్చిరెడ్డి,సౌత్ మల్టిపుల్ కో-ఆర్డినేటర్ సత్య ప్రసాద్ ,మై టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన "పిల్లి" దంపతులు

● కోరమండల్,జెమిని తదితర పరిశ్రమల పై కాలుష్య నియంత్రణ చేపట్టాలి.

● నియోజక సమస్యలపై వినతిపత్రం అందజేత



**కాకినాడ రూరల్,ఆగష్టు 3 (వార్తాప్రభ) :** మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి వారితో భేటి అయ్యి నియోజక వర్గ సమస్యలపై వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు.ఇందులో ప్రధానంగా సముద్రతీర ప్రాంతంలో ఉన్న కోరమండల్, జెమిని, అదానివిల్మర్ తదితర పరిశ్రమల వలన చుట్టూ ప్రక్కల గ్రామాలలో నివాసం వుంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,అనారోగ్య సమస్యలను వివరించారు.కొన్ని పరిశ్రమల యాజమాన్యం చుట్టూ ప్రక్కల గ్రామాలలో అతి తక్కువ ధరలకు భూములు కొనుక్కుని పరిశ్రమలలో ఉపాధి కల్పిస్తామని చెప్పి ఒరిస్సా, జార?ండ్,బీహార్ వాసులను నుండి పనులకు తీసుకుంటూ స్థానికంగా ఉన్న ప్రజలను మోసం చేసిందని తెలిపారు. అలాగే గత 12ఏళ్ల నుండి నియోజక వర్గంలోని రమణయ్య పేట,వాకలపూడి, వలసపాకల,చీడిగ, ఇంద్రపాలెం,తూరంగి గ్రామ పంచాయతీలకు గత 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉండడం వలన ఆయా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని, కాకినాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 42,48 డివిజన్ లు విలీనం అయినా వాటికి ఎన్నికలు లేకపోవడం వలన ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతూనే ఉన్నాయని దీనిపై తగు నిర్ణయం తీసుకుని ఎన్నికలు జరిపించాలని కోరారు.దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రులను,అధికారులను ఈ సమస్యలపై పర్యవేక్షించమని ఆదేశాలు జారీ చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## ముర్రు పాలు బిడ్డకు క్షేమం సీడీపీఓ సముద్రవేణి



కృత్తివెన్ను,ఆగష్టు 3 (వార్తాప్రభ) : సీతనపల్లి పంచాయతీ పరిధిలో సీతనపల్లి వన్ అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించరు . ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం. సముద్ర వేణి మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమని,బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని, బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తల్లిపాలు ఇస్తూ అనుబంధ పోషకాహారం కొనసాగించాలని, రెండు సంవత్సరాల లోపు పిల్లలలో బ్రెయిన్ 90 శాతం అభివృద్ధి చెందుతుందని, తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని పోత పాలు పిల్లలకు పట్టించరాదని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను పిహెచ్సి డాక్టర్ సాయి సందీప్ పిల్లలకు ఎలా పాలు ఇవ్వాలో, ఇచ్చిన తర్వాత భుజంపై వేసుకోవాలని 20 నిమిషాలు భుజముపై నిమరాలని తల్లులకు చెప్పినారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి ,మహాలక్ష్మి, రత్నకుమారి, అమలేశ్వరి లక్ష్మీ, ప్రసన్న, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం-జోజి కటాక్షం

● జి.కొండూరు ఎస్సీ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు





జి.కొండూరు,ఆగష్టు 3 (వార్తాప్రభ) : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని,పుట్టిన అరగంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ పరిధిలోని జి.కొండూరు సెక్టార్ సూపర్వైజర్ జోజి కటాక్షం తెలిపారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామం ఎస్సీ ఏరియాలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జోజి కటాక్షం మాట్లాడుతూ ఆగస్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలే ఆ బిడ్డ కు అమృతాహారంగా ఉపయోగపడతాయన్నారు.అంగన్వాడీ కేంద్రాలలోని బాలింతలు,గర్భిణీ స్త్రీలకు బిడ్డకు తల్లిపాలు పట్టించడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ పోషకాహారం అని వెల్లడించారు. ప్రభుత్వం ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారా న్ని సద్వినియోగించుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లీబిడ్డలు క్షేమంగానూ, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి.వాణి,ఈ.నాగమణి, బి. జయకుమారి,బి.హేన,పి.విష్ణు చందన, వి.విజయనిర్మల,యమ్.మేరీ,బి.జ్యోతి 8 అంగన్వాడి కేంద్రాల నుంచి తల్లులు, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బేడా(బుడగ )జంగం సమస్యలపై సీఎం చంద్రబాబు ని పల్ల శ్రీనివాస్ ని కలిసిన నాయకులు

● సానుకూలంగా స్పందించిన సీఎం



పెదన,ఆగష్టు 3 (వార్తాప్రభ) : సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని సీఎం క్యాంప్ కార్యాలయంలో కేంద్ర కృష్ణాజిల్లా బేడ బుడ్గ జంగం నాయకులు. నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కలిసి బేడా(బుడగ )జంగం జాతికి జరుగుతున్నటువంటి నష్టాన్ని, భవిష్యత్తు తరాలకు సంభవిస్తున్నటువంటి. అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వెంటనే. ఈ పిటిషన్ పై సమగ్ర దర్యాప్తు చేసి అతి త్వరలో కొద్ది రోజులలోనే ఆన్లైన్ ప్రవేశపెడతాము మరియు మీ కుల సమస్య తీరేట్టు చేస్తాం అని హామీ ఇచ్చారు మీ కులం పై మాకు పూర్తి అవగాహనలు ఉన్నాయి అని వారు తెలియజేశారు. వెంటనే వారు ప్రిన్సిపల్ సెక్రెటరీ కి రాష్ట్ర నోటింగ్ పంపించారు.ఈ కార్యక్రమంలోనాయకులు చెన్నూరు ఏసు బైలపాటియేసు చెన్నూరు జీవన్ బాబుమరియు యఫ్ యఫ్ సి ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాల డ్రైనేజి సమస్యకు పరిష్కారం



విస్సన్నపేట,ఆగష్టు 3 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో ఇందిరానగర్ లో సుదీర్ఘకాలంగా పరిష్కారం కాని డ్రైనేజీ వ్యవస్థ కు శాశ్వత పరిష్కారాన్ని కల్పించడంతో ఇందిరానగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంటు రోగాలు ప్రబలకుండా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో పైపులైన్ ద్వారా మురుగు నీరు బయటకు వెళ్లేందుకు సిద్ధం చేసినట్లు ఈవో హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి భర్త వార్డ్ మెంబర్ రాజేష్ శ్రమదానం అందించడం పరిసర ప్రాంత వాసులను ఆకర్షించాయి.

## వివేకానంద డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



చల్లపల్లి: అవనిగడ్డ,ఆగష్టు 3 (వార్తాప్రభ) : స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీ ఆర్ కే నగర్, ఎస్.ఆర్.వై.ఎస్.పీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, వివేకానంద డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. విజయవాడ చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లయన్స్ బ్లడ్ బ్యాంకు వారిచే నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ , ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూకేలో వృక్షాలు కాపాడతాం..



కాకినాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) : జెఎన్టియుకె ప్రాంగణంలో శనివారం యూనివర్శిటీలోని పెద్ద వృక్షాలను సంరక్షించేందుకు మరియు నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై రిలయన్స్ ప్రతినిధులతో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ సమీక్ష నిర్వహించి పురాతన వృక్షాలను సందర్శించారు. ఈ సమీక్షలో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జిజి. మురళీకృష్ణతో పాటు రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, పూర్వ విద్యార్థి ప్రొ. బి. ఆర్. ఫణికుమార్, రిలయన్స్ కాకినాడ అసెట్ టెక్నికల్ హెడ్ వేణుగోపాలరాజు, సిఎస్ఆర్ హెడ్ పి. సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా యూనివర్శిటీలోని పురాతన వృక్షాలను సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలోని అతి పెద్ద వృక్షాలను ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అందంగా తీర్చిదిద్ది అనుబంధ కళాశాలలకు ఆదర్శంగా చూపిస్తామన్నారు. తద్వారా అనుబంధ కళాశాలల్లోని ఏదైనా పురాతన వృక్షాన్ని జెఎన్టియుకె నమూనాలో తీర్చిదిద్దేలా సహకరిస్తామన్నారు. జెఎన్టిటియుకె యూనివర్శిటీని గ్రీన్ క్యాంపస్ గా తీర్చిదిద్దేందుకు నీటి పునర్వినియోగం, హెరిటేజ్ వృక్షాల పరిరక్షణకు నమూనాలు రూపొందించేందుకు రిలయన్స్ సంస్థ సహకారం తీసుకుంటున్నామన్నారు. వృక్ష సంపదను సంరక్షించేందుకు గాను రిలయన్స్ సంస్థకు ప్రతిపాదనలు పంపించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు.అనంతరం యూనివర్శిటీలోని పరీక్షల విభాగం, అలూమ్ని ఆడిటోరియం, హాస్టల్ రోడ్, ఓల్డ్ ఆడిటోరియం మరియు నక్షత్ర వనం వద్ద గల పురాతన వృక్షాలను రిలయన్స్ ప్రతినిధులతో కలిసి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ, అధికారులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాథ్, ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ ప్రొ. వి. శ్రీనివాసులు, ఏఈఈలు సిహెచ్. సన్నీ ఫ్రాన్సిస్, బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## "వార్తా ప్రభ" కథనానికి స్పందన

● సూచిక బోర్డు ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



చంద్రగిరి,ఆగష్టు 3 (వార్తాప్రభ) : చంద్రగిరి విద్యుత్ కార్యాలయం వద్ద ఎట్టకేలకు సూచిక బోర్డును శనివారం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. జూలై 31వ తేదీన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... ఇబ్బంది పడుతున్న ప్రజలు జూలై 31వ తేదీన "వార్తా ప్రభ" దినపత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ కార్యాలయ ఆవరణంలో ఉండే అన్ని శాఖల కార్యాలయాల పేర్లతో సూచిక బోర్డును కార్యాలయం బయట ఏర్పాటు చేశారు. ఇకపై మండలంలోని ప్రజలు సులభతరంగా విద్యుత్ కార్యాలయ ఆవరణంలో ఏ ఏ శాఖల అధికారులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకోవచ్చును. సూచిక బోర్డు ఏర్పాటు చేయడంపై పట్టణంలోని ప్రజలు, వృద్ధులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర సహాయమంత్రికి ఘన స్వాగతం పలికిన వీర కిరణ్ యాదవ్



తిరుపతి,ఆగష్టు 3 (వార్తాప్రభ) : కేంద్ర మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటి సారిగా తిరుమల శ్రీవారి దర్శనం కొరకు విచ్చేసిన కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ కు తిరుపతి విమానాశ్రయము నందు తిరుపతి శ్రీ వేంకటేశ్వర మెడికల్ కళాశాల ప్రజా సంభంధాల అధికారి వీరకిరణ్ పుష్పగుచ్ఛం అందించి దుశాలవతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సహాయమంత్రి శ్రీవారి దర్శనార్థం బయలుదేరి తిరుమల కు చేరుకున్నారు.

## అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన నరసింహ యాదవ్



తిరుపతి,ఆగష్టు 3 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15న అన్నా క్యాంటీన్ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టనుంది. ఇందులో భాగంగా శనివారం తిరుపతిలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయు పాయింట్లు తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ అన్నా క్యాంటీన్ల స్థలాలను పరిశీలించారు. ఆగస్టు 15 కళ్ళ అన్నా క్యాంటీన్లను పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని అధికారులను కోరారు. అనంతరం నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు పేరుమీద పేదలకు, శ్రామికులకు తక్కువ ధరలకే భోజనం అందించడం ఎంతో ఆనందకరంగా ఉందని తెలియజేశారు . పేదలకు ఆకలి తీర్చడమే ధ్యేయంగా అన్నా క్యాంటీన్లు ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మనోహర్ ఆచారి, యశ్వంత్ రెడ్డి, చిత్తూర్ రవిశంకర్ యాదవ్, శంకర్ యాదవ్, మురళి, సురేష్, పెంచలయ్య,చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు గురికావొద్దు - సీఐ ఎం.సత్యనారాయణ



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 3 (వార్తాప్రభ) : సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ అన్నారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు - డ్రగ్స్ వినియోగంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు, ఉద్యోగాలు ఇస్తామని ఆన్ లైన్ లో చేసే ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు. అపరిచిత లింకులను ఓపెన్ చేసి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. ఇటీవల సైబర్ మోసాలు ఎక్కువయ్యాయని, వాటి బారిన పడకుండా ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలవుతున్న వారిలో యువతులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి వినియోగం ఎక్కువగా ఉందన్నారు. గంజాయి మత్తులో నేరాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంపై విద్యార్థి దశ నుంచే పూర్తి అవగాహన కలిగి సమాజాన్ని చైతన్యవంతం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ బదిలీ



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 3 (వార్తాప్రభ) : ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ బదిలీ అయ్యారు. గవర్నర్ పేట సీఐగా నియమిస్తూ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల్లో రిలీవ్ అయ్యే అవకాశం ఉంది. ఆయన స్థానంలో ఇంకా ఇక్కడ ఎవరినీ నియమించలేదు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారంతో ఎంతో సమర్థవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేసి పలువురి మన్ననలు పొందారు.

## అక్రమంగా రేషన్ బియ్యం పట్టివేత



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 3 (వార్తాప్రభ) : కొండపల్లి పట్టణంలోని షాదీఖానాలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. సుమారు ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించారు. రేషన్ పంపిణీ చేసే వాహనం ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు నిల్వ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా రాత్రి వేళల్లో బియ్యం తరలిస్తున్నట్లు తెలిపారు. బొమ్మల తయారీ కోసం అంటూ స్థలాన్ని బాగు చేసుకుని రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు చెప్పారు. బియ్యం పంపిణీ వాహనం డ్రైవరే స్వయంగా అక్రమ రవాణా చేసి నిల్వ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ పంపిణీ వాహనంలో 46 బస్తాల బియ్యం, స్థలంలో 105 బస్తాలు, రేషన్ పంపిణీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన సీఐ సత్యనారాయణ

● పోలీసులకు కృతజ్జతలు తెలిపిన తల్లి



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 3 (వార్తాప్రభ) : బాలుడు మిస్సింగ్ కేసును ఇబ్రహీంపట్నం సీఐ ముత్యాల సత్యనారాయణ ఛేదించి తల్లికి అప్పగించారు. కొండపల్లికీ చెందిన ఉదయ్ కుమార్ స్థానిక క్రాంతి హై స్కూల్ లో చదువుతు న్నాడు. మూడు రోజుల క్రితం తప్పిపోవడంతో తల్లీ నరసమ్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ముత్యాల సత్యనారాయణ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాల్లో పోలీసులు వేతికారు. విజయవాడ బస్టాండ్ లో బాలుడు సురక్షితంగా పోలీసులకు దొరికాడు. శనివారం సీఐ సత్యనారాయణ బాలుడిని తల్లికీ అప్పగించారు. బాలుడిని వెతికి సు రక్షితంగా అప్పగించడంతో తల్లీ సీఐ సత్యనారాయణకు, పోలీసులకు కృతజ్ఞ తలు తెలిపింది.

## యాదవులకు సముచిత స్థానం కల్పించడంలో తెదేపా వైఫల్యం - మున్నా అశోక్ సింహ యాదవ్



మాచర్ల,ఆగష్టు 3 (వార్తాప్రభ) : మాచర్ల నియోజకవర్గంలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ వైఫల్యం అయిందని అశోక్ సింహ యాదవ్ అన్నారు. పట్టణంలోని యాదవ్ సంఘ కార్యాలయంలో శనివారం నాడు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఉన్న సమయంలో పార్టీ వెన్నుదన్నుగా నిలిచింది యాదవులు అని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న, అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించిన, ఎక్కడ తగ్గకుండా పార్టీ గెలుపుకై పోరాడారని, అదే విదంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యాదవులకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమైందని, ఇప్పటికైనా ఆ విషయాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన వారికి సముచిత స్థానం కల్పించాలని, అంతేకాకుండా వారికి నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో యాదవ్ సంఘ సభ్యులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వరం

● బట్టీ విధానానికి స్వస్తి.. సృజనాత్మకత పెంపొందించడం, ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడం నూతన విద్యా విధానం ప్రధాన ఉద్దేశం ● విద్యార్థి దశలోనే నైపుణ్య శిక్షణ, తద్వారా స్వయం ఉపాధితోపాటు చదువుకునే వెసులుబాటు ● భారతదేశ అభివృద్ధిలో నూతన జాతీయ విద్యా విధానం పాలసీది కీలక పాత్ర ● కొత్త విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమే.. అధిగమిస్తాం ● గత పాలకులు సరైన విద్యా విధానం, ఆర్థిక విధానం తీసుకురావడంలో విఫలం ● గత ఐదేళ్లల్లో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవం ● దేశాన్ని అన్ని రంగాల్లోనూ సమున్నత స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంగా గౌరవ ప్రధాని ప్రారంభించిన గొప్ప కార్యక్రమాల్లో 'జాతీయ విద్యా విధానం%-%2020' ఒకటి



విజయవాడ,ఆగష్టు 3 (వార్తాప్రభ) : 'ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం%-%2020 అమలు, సవాళ్లు' అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడి "నూతన జాతీయ విద్యా విధానం -2020" ఉపాధ్యాయులు, విద్యార్థులకు వరం లాంటిదని, ఈ విధానం విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. 'ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం%-%2020 అమలు, సవాళ్లు' అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ శనివారం సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లోనూ సమున్నత స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంగా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ ప్రారంభించిన గొప్ప కార్యక్రమాల్లో 'జాతీయ విద్యా విధానం%-%2020' ఒకటని పేర్కొన్నారు. బట్టీ విధానానికి స్వస్తి పలికి సృజనాత్మకత పెంపొందించడం, ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడం నూతన విద్యావిధానం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి దశలోనే నైపుణ్య శిక్షణ, తద్వారా స్వయం ఉపాధితోపాటు చదువుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఏ దేశంలో అయినా విద్యాభివృద్ధి ఉంటేనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇది సాకారమవ్వాలంటే భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం అవసరమని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం%-%2020 అచ్చంగా అలాంటిదే అని అభివర్ణించారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, ఇతర ఇబ్బందులు ఉన్నవారికి కూడా ఈ నూతన విద్యా విధానం ద్వారా ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎనిమిదో తరగతి నుంచి ఇతర దేశాల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు నూతన విద్యా విధానంలో వచ్చిన ఫలితాలు కేంద్రం వల్లే అని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత కారణంగా మంచి ఉద్యోగాలు సాధించే అవకాశాలు పెరిగాయన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందన్నారు. కష్ట తరమైన విద్య నుంచి నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో ఉండే విద్యా విధానం అందుబాటులోకి రావటం వల్ల విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం అభివృద్ధిలో ఈ నూతన జాతీయ విద్యా విధానం పాలసీది కీలక పాత్ర అన్నారు.